


2లో..

# వీడని నిధుల గ్రహణం

తొలగని ఆందోళనలు

అటకెక్కిన మన ఊరు మనబడి లక్ష్యం

నెరవేరకుండానే నిలిచిన పథకం

కోట్లల్లో పేరుకుపోయిన బకాయిలు

విసిగి వేసారి పాఠశాలలకు తాళం వేస్తున్న గుత్తే దారులు

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ కోరిన శాసనమండలి చైర్మన్

ముందుకు కదలని నిధుల విడుదల దస్త్రం


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 21, జనవరి 2026 16 పేజీలు






2 లో..

# టీటీడీ స్థాయిలో.. యాదగిరిగుట్ట ట్రస్ట్

**మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** వచ్చే ఫిబ్రవరి నెలలోగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనుందని టీటీడీ స్థాయిలో ట్రస్టు ఏర్పాటు ఉంటుందని రాష్ట్ర ,రోడ్డు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

యాదగిరి కొండ పైన భక్తుల ఏర్పాట్ల కోసం మరిన్ని నిధులు వెచ్చించనున్నట్లు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మేడారం దగ్గర క్యాబినెట్ మీటింగ్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమైన విషయమని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 320 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు మరిన్ని నిధులను కూడా ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దనున్నట్లు,




2 లో..

# ఎన్నికల సంఘం బిజీ.. బిజీ

**స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే గుర్తుల ఉత్తర్వులు జారీ**

**స్వతంత్రులకు 75 రకాల గుర్తులు కేటాయింపు**

**బి ఫాం ప్రకారం పార్టీ గుర్తుల కేటాయింపు**

**మున్సిపాలిటీల్లో ఎన్నికల హడావుడి**

**షెడ్యూలు ప్రకటనకై ఎదురుచూపులు**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రకటించింది. రిజర్వేషన్లు ఖరారు చేశారు. పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. బ్యాలెట్ బాక్సులను సైతం సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి సరిపడా సౌకర్యాలు కల్పించే చర్యల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క ప్రక్రియ పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలలో వార్డులకు పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే గుర్తులను సైతం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు 75 రకాల గుర్తులను కేటాయించనున్నారు.

పార్టీ పరంగా పోటీ చేసే వారికి ఆయా పార్టీల గుర్తులను ఎలాగూ కేటాయిస్తారు. బి ఫారం లు అందజేస్తే పార్టీకి సంబంధించి గుర్తులను కేటాయిస్తారు. ఇక స్వతంత్ర అభ్యర్థులకు మాత్రం వివిధ రకాల గుర్తులను కేటాయించనున్నారు. స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే గుర్తులు ఎయిర్ కండిషనర్, యాపిల్, బ్యాట్, పండ్ల బుట్ట, సీసా, బ్యాటరీ టార్చ్, గాజులు, బ్రెడ్, బైనాక్యులర్, కెమెరా, బకెట్, చైను కుర్చీ, క్యారం బోర్డు, చపాతీ రోలర్, కోటు, కొబ్బరి తోట, మంచం, కప్పు, సాసర్, కటింగ్ ప్లేయర్, డ్రిల్లింగ్ మిషన్, డంబెల్స్, విద్యుత్ స్తంభం, ఎన్వలప్ కవర్, పిల్లన్నగ్రోవి, ఫుట్బాల్,



2 లో..

# ఆదర్శవంతంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

**మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**2500 మంది విద్యార్థులకు వసతి కల్పన**

**నాణ్యతలో రాజీ లేదు**

**ఈ ఏడాది చివరికి పూర్తి చేయాలని ఆదేశం**

**79 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు**

గరిడేపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యాసంస్థలుగా నిలుస్తాయని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## టీటీడీ స్థాయిలో యాదగిరిగుట్ట ట్రస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

ఆలేరు మున్సిపాలిటీ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అదనపు నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని, ముఖ్యమంత్రి మంత్రుల వద్ద బీర్ల ఐలయ్య నమ్మకాన్ని మరింత పెంచుకోవాలని అదనపు నిధుల మంజూరి కోసం ఆలేరు ప్రజలకు మున్సిపాలిటీ ఎన్నికలు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అన్ని మండల కేంద్రాలకు డబుల్ రోడ్ల నిర్మాణం త్వరలో పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

**నిరాడంబరుడు బీర్ల ఐలయ్య.... రాజక్నీయగా నాకంటే ఎత్తుకు ఎదుగుతాడు..... మంత్రి కోమటిరెడ్డి :**

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంత ఎత్తుకు ఎదిగినా నిరాడంబరాంగానే ఉంటాడని, త్వరలోనే రాజకీయంగా నాకంటే ఎత్తుకు ఎదుగుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నా రు. మంగళవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం పలు అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గ ప్రజల ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం బీర్ల ఐలయ్య ఆలోచిస్తూ మంత్రులు ముఖ్యమంత్రి దగ్గర అవసరమైన నిధులను మంజూరి చేయించుకుంటారని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కాకముందు తర్వాత బీర్ల ఐలయ్య వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు లేదని ఆయన అన్నారు. తనలాగే ఆయన కూడా ప్రజల కోసం ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి అని మంత్రి కితాబిచ్చారు. మరో రెండు మార్లు బీర్ల ఐలయ్య తప్పకుండా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాడని మంత్రి జోష్యం చెప్పాడు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక నిధులను మంజూరీ చేయడం సంతోషకరమని త్వరలోనే నియోజకవర్గంలో నాలుగు సబ్ స్టేషన్లను ప్రారంభించుకొని వచ్చే వేసవి నెలల్లో మరింత నాణ్యమైన కరెంటు రైతులకు ప్రజలకు అందజేయనున్నట్లు చెప్పారు.శ్రీ స్వామివారి సేవలో మంత్రి కోమటిరెడ్డి : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని మంత్రి కోమటిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో ఆలయ మర్యాదలతో ప్రధాన ఆలయంలోకి స్వాగతించారు. మొదటగా ధ్వజస్తంభ దర్శనం అనంతరం స్వయంభుల దర్శనం చేసుకున్నారు. సువర్ణ పుష్పార్చన గోత్రనామార్చనలు ప్రత్యేక అష్టోత్తర పూజలను జరిపారు. అనంతరం వేద ఆశీర్వచన మంటపంలో మంత్రి కోమటిరెడ్డికి అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి విశేష వస్త్రంతో సత్కరించారు ఆలయ చైర్మన్ నరసింహమూర్తి స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేసి గౌరవించారు.

## ఎన్నికల సంఘం బిజీ.. బిజీ

(మొదటి పేజీ తరువాయి..)

ఫుట్బాల్ ప్లేయర్, గౌను, గరాట, గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యి, గ్రామ్ ఫోన్, హాకీ కర్ర, బంతి, పనస పండు, బెండకాయ, పోస్ట్ డబ్బా, గొళ్ళెం, లూడో, అగ్గిపెట్టె, మైకు, మూకుడు, ప్యాంటు, పెన్ డ్రైవ్, అనాస పండు, కుండ, ప్రెషర్ కుక్కర్, రిఫ్రిజిరేటర్, ఉంగరం, సేఫ్టీ పిన్, కుట్టు మిషన్, కత్తెర, నౌక, సితార్, సాక్స్, సోఫా, స్పానర్, స్టెతస్కోప్, స్టూల్, స్విచ్ బోర్డు, టేబుల్, టెలిఫోన్, టూత్బ్రష్, ట్రంపెట్, టైర్స్, వయోలిన్, వాల్నట్, వాటర్ మిలన్, బావి, ఈల, సూది, తదితరు గుర్తులను కేటాయించేందుకు నిర్ణయించారు. ఇక కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, టిడిపి, అమ్మ ఆద్మీ పార్టీ, సిపిఎం, సిపిఐ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, వైఎస్ఆర్సిపి, బి.ఎస్.పి, తదితర పార్టీలకు సంబంధించిన అభ్యర్థులకు ఆయా పార్టీ గుర్తులు కేటాయిస్తారు. ఏ క్షణాన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసు కుంది. రాజకీయపక్షాలు అభ్యర్థుల ఎంపికలో తల మునకలయ్యారు. నియోజకవర్గ స్థాయిలో, మున్సిపాలిటీల పరిధిలో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ క్యాడర్ను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 పురపాలక సంఘాలు ఉన్నాయి. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటైన సంగతి తెలిసిందే. నకిరేకల్ మున్సిపాలిటీ మినహా మిగిలిన 17 మున్సిపాలిటీలు ఒక మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికలు జరగనున్నాయి. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు 171 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు 141 వార్డులు ఉన్నాయి, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సి పాలిటీలు 104 వార్డులు ఉన్నాయి. నోటిఫికేషన్ రావడం ఖాయమని వివిధ రాజకీయ పక్షాలు భావిస్తూ ఎన్నికల ప్రచారంలోకి దూకుతున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల పరిధిలో సమీకరణలు మారుతున్నాయి. ఆయా పార్టీ అధిష్టానాలు గెలువు గుర్రాలపై దృష్టి సారించాయి. మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల హడావుడి ఊపందుకుంది.

## ఆదర్శవంతంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డిపల్లిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులు ఆదేశించారు. ఐదు లక్షల 36వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం పారదర్శకంగా ఉండాలని, నిర్మాణంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు వారికి వసతి కల్పించే విధంగా అన్ని అధునాతన హంగులతో కూడిన పాఠశాల భవనాలను, హాస్టలను, దీనిలో పనిచేసే సిబ్బందికి క్వార్టర్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 79 నియోజకవర్గాలలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేయగా, వీటిలో 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్మాణంలో భాగంగా 20 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన బిటి డబుల్ రోడ్డు ను వచ్చే వేసవికాలం వరకు పూర్తి చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. వ్యవసాయ క్షేత్రంగా గుర్తింపు పొందిన మారుమూల గ్రామమైన గడ్డిపల్లి గ్రామానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల లాంటి విద్యాసంస్థలు రావడం గర్వకారణం అని తెలిపారు. అధికారులు భవన నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని, దీంతోపాటు నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలని పనుల నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన ఉద్ఘటించారు. నెలకు ఒకసారి పాఠశాల నిర్మాణం పనులను తనిఖీ చేస్తానని తెలిపారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ఇసుక, బ్రిక్స్ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని ఆయన వెల్లడించారు. పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండి గణపతి రెడ్డిని ఆయన కోరారు. గణపతి రెడ్డి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్,, జిల్లా ఎస్పీ కే నరసింహ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, ఆర్అండ్బి ఈ సీతారామయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ స్రవంతి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, గడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వీడని నిధుల గ్రహణం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ప్రతిష్టాత్మక పథకం 'మన ఊరు-మన బడి' నిధుల సంక్షోభంలో చిక్కుకుని అటకెక్కింది. పాఠశాలల రూపురేఖలు మార్చాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ పథకం నిధుల విడుదలలో తీవ్ర జాప్యం వల్ల కాగితాలకే పరిమితమవుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోనే దాదాపు రూ. 7కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోవడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.పలు ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ పనులు, పెయింటింగ్ వంటి అభివృద్ధి పనులు ప్రారంభమైనానిధుల విడుదల ఆలస్యం కారణంగా గుత్తేదారులు ముందుకు రావడం లేదు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో పలుచోట్ల గుత్తేదారులు విసిగి వేసారి పాఠశాలలకు తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది.స్థానికంగా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."పిల్లల భవిష్యత్తు కోసం ప్రారంభించిన పథకం ఇలా నిలిచిపోవడం దారుణం" అని పలువురు గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే అంశంపై ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ స్వయంగా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. అయినప్పటికీ నిధుల విడుదల దస్త్రం ఇంకా కార్యాలయాల చుట్టూ తిరుగుతుండటంతో




సమస్య ముందుకు కదలడం లేదు.జిల్లా విద్యాశాఖ అధికారుల సమాచారం ప్రకారం యాదాద్రి జిల్లాలో 149 కి పైగా పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. కొన్ని చోట్ల నిర్మాణ సామగ్రి బయటే పడి ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో సగం కూల్చిన గోడలతో విద్యార్థులు ప్రమాదంలో చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ అంశంపై పలుమార్లు ప్రభుత్వానికి లేఖలు రాసినా, ఇప్పటివరకు స్పష్టమైన హామీ రాలేదని సమాచారం. నిధుల కొరత కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయనే సమాధానమే వస్తోందని చెబుతున్నారు.కోట్లాది రూపాయల బకాయిలు ఎప్పుడు విడుదల అవుతాయి?ఆగిపోయిన పాఠశాల పనులు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయి?విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎలాంటి తక్షణ చర్యలు తీసుకుంటుంది?ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోతే, మన ఊరుమన బడి పథకం కేవలం ప్రచారానికే పరిమితమయ్యే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

**బకాయి బిల్లులను విడుదల చేయాలని పాఠశాల తాళం వేస్తున్న గుత్తే దారులు...**

దొరికిన చోటల్లా అప్పులు, సప్పులు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన వివిధ అభివృద్ధి పనులను పాఠశాలలో పూర్తి చేసాం, ముచ్చటగా మూడేళ్ల గడిచిపోతున్న చేసిన పనులకు బిల్లుల చెల్లింపులకు దిక్కుమొక్కు లేకుండా పోవడంతో తమ గోడు తీర్చే నాధుడే కరువయ్యారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ గుత్తేదారు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల గేటుకు తాళం వేసిన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. ఇదే పరిస్థితి జిల్లాలో అనేక మండలాల్లో నెలకొన్నది .వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రైవేటు పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలను సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో మన ఊరు మనబడి స్కీము కింద మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టింది .లక్ష్యం ఎంతో మంచిదైనప్పటికీ నిధులలో ఏమి సమస్యతో అనేక అభివృద్ధి పనులు అర్ధాంతరంగానే ఆగిపోయినాయి. చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు నానా అవస్థలు పడుతున్నారు.

**48 కోట్లతో 251 పనులు మంజూరు ..**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో మన ఊరి మనబడి స్కీమ్ కింద 48 కోట్లతో సుమారుగా 251 పాఠశాలలకు నిధులు మంజూరు చేసింది .మంజూరైన పనుల్లో కేవలం 61 పనులుమాత్రమే పూర్తి చేసింది. చేసిన పనులకే సుమారుగా ఏడు కోట్ల నిధులు చెల్లింపులు జరగాల్సి ఉంది. మిగిలిన 149 పనులు నిధులలో ఏమిటో అర్ధాంతరంగా ఆగిపోయినాయి.. ఇది ఇలా ఉంటే జిల్లాలో 251 స్కూళ్లకు నిధులు మంజూరవుతే అందులో 83 ఉన్నత పాఠశాలలకు ,148 ప్రాథమిక పాఠశాలలు, 20 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆలేరు నియోజకవర్గంలో 106 పనులు మంజూరు అవుతే అందులో 33 ఉన్నత పాఠశాలకు, 66 ప్రాథమిక పాఠశాలలకు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు,అదే భువనగిరి నియోజకవర్గంలో 76 పనులు మంజూరు అయితే అందులో 26 ఉన్నత పాఠశాలకు, 41 ప్రాథమిక పాఠశాలకు ,9 ప్రాథమికోన్నత పాఠశాలకు, మునుగోడు నియోజకవర్గంలో 36 పనులు మంజూరు అయితే అందులో 13 ఉన్నత పాఠశాలకు ,21 పాదమిక పాఠశాలకు ,ఒక ప్రాథమికోన్నత పాఠశాలకు ,నకిరేకల్ నియోజకవర్గంలో 15 పనులు మంజూరు అయితే అందులో 4ఉన్నత పాఠశాలకు, 9 ప్రాథమిక పాఠశాలలకు ,2 ప్రాథమిక పాఠశాలకు ,తుంగతుర్తి నియోజకవర్గంలో 19 పనులు మంజూరవుతే ఏడు ఉన్నత పాఠశాలలకు ,11 ప్రాథమిక పాఠశాలలకు, ఒక ప్రాథమిక పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్**

**భువనగిరి రూరల్ జనవరి 20 ప్రభాతవార్త**

:బిజెపి జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ నియమితులైన సందర్భంగా మంగళవారం జిల్లా కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వట్టిపల్లి శ్రీనివాస్లు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో పోటీ చేయాలని,కార్యకర్తలు గడపగడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయాలని అన్నారు. పురపాలక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, జిల్లా ప్రధాన



కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కౌన్సిల్ మెంబర్ కోళ్ల బిక్షపతి, పట్నం కపిల్, మేడి కోటేష్ ,మంగు నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, పాదరాజు ఉమా శంకర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి కృష్ణ చారి,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, యాట వెంకటేష్, రత్నపురం శ్రీశైలం, కొలిచెలిమా మల్లికార్జున్, కానుకుంట రమేష్, గౌలికార్ కిషన్ జి తదితరులు పాల్గొన్నారు.

# చిర్రగూడూరులో 'ఏరైవ్ అలైవ్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**అడ్డగూడూరు, జనవరి 20 ప్రభాత వార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో మంగళవారం 'ఏరైవ్ అలైవ్-2026' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ అక్ష మ్ష్ ఆదేశాల మేరకు, ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలను ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. అతివేగంతో వాహనాలు




నడపకూడదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ శీల లింగమల్లు, గ్రామస్తులు కూటికంటి రమేష్, మందుల సోమయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి రూరల్ జనవరి 20 ప్రభాతవార్త :** మహిళలను ఆర్థికంగా ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం అని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సుమారు మూడు కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలోనే భువనగిరి నియోజకవర్గం లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాలకు 43 కోట్ల 81



లక్షలు అందజేశామని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు, ఉచిత కరెంట్ అందజేస్తున్నామని మహిళలంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పురపాలక ఎన్నికలలో మహిళలంతా కలిసికట్టుగా పనిచేయాలని, కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, గ్రంధాలయ చైర్మన్ ఆవేశ్ చిస్థి, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**భువనగిరి రూరల్ జనవరి 20 ప్రభాతవార్త**



:పట్టణం పరిధిలోని స్వర్ణగిరి దేవాలయంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కౌలు రైతులతో దేవాదాయ అధికారుల సమావేశం

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 20 , ప్రభాతవార్త :**

మండలంలోని బూరుగడ్డ గ్రామం శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంనకు సంబందించిన భూముల కౌలు రైతులతో ఎండోమెంట్ అదికారులు సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ లక్షణరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు . ఆలయ భూముల కౌలు ధరలు నిర్ణయించటానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే భాస్కర్, దేవాదాయ శాఖ దేవాదాయ శాఖ సంతోష్ రెడ్డి, హుజూర్ నగర్ దేవాలయాల ఈవో గుజ్జుల కొండారెడ్డి లు ఈ సమావేశంలో కౌలు ధరలు పెంపుపై చర్చించి నిర్ణయించనున్నట్లు తెలిపారు .ఈ నెల 21 న దేవాలయ ప్రాంగణంలో మధ్యాన్నం 3 గంటల వరకు కౌలు రైతులు హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## నేరాలు-దారుణాలు

# కర్ల రాజేష్ లాకప్ డెత్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 20,ప్రభాత వార్త:**



పోలీస్ లాకప్ డెత్ లో మృతి చెందిన కర్ల రాజేష్ మృతి విషయంలో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పందించాల ని ఎమ్మార్పీ ఎస్ జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ కోరారు.హుజూర్ నగర్ పట్టణము లోని ప్రెస్ క్లబ్లో మంగళ వారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కోదాడ కి చెందిన కర్ల రాజేష్ ను చిలుకూరు పోలీస్ స్టేషన్లో పోలీ సులు చిత్రహింస లకు గురిచేసి అమానుషంగా చంపారని అన్నారు. కేసులో ఎ1 గా ఉన్న చిలుకూరు ఎస్సై సురే ష్ రెడ్డి ని ఎస్పీ ఆఫీసు కు అటా చ్ చేసి బీసీ వర్గానికి చెందిన సిఐ ప్రతాప లింగమును సస్పెం డ్ చేయడం సరైన విధానం కాద ని విమర్శించారు. కర్ల రాజేష్ నేటికీ రెండు నెలలు గడిచినా ఇంతవ రకు ఎస్ఐని సస్పెండ్ చేయక పోవడం వెనుక రాజ కీయ పెద్దలు ఎవరో తేలాలన్నా రు. ఈ విషయం లో మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి తక్షణమే మౌనం వీడకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా మని తెలిపారు. కర్ల రాజేష్ కస్టోడియల్ డెత్ కారకు లైన అందరిపై మర్డర్ కేసు, అట్రా సిటీ కేసు నమోదు చేసి, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిం చి కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశం లో ఎమ్మార్పీఎస్ నాయ కులు రాజు మాదిగ, బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ, చింతరాల నాగయ్య మాదిగ, మందనాగరాజు మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, రెడ్డపంగు వెంకటేశ్వర్లు మాదిగ మేరిగ మట్టపల్లిమాదిగ మీసాల శరత్ బాబు మాదిగ తెల్ల రవీంద ర్ మాదిగ, మంద శ్రీకాంత్ మాది గ, ఎం ఎస్ పి నాయకులు గుండె పంగు బాబు మాదిగ లు పాల్గొ న్నారు.

# గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి.**

**మఠంపల్లి. జనవరి 20 ప్రభాతవార్త.** రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున గవర్నర్ పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి అధికారుల ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ తో కలిసి ఆయన మట్టపల్లిలో పర్యవేక్షించారు దేవాదాయ శాఖ అధికారులు ధర్మకర్తల తో సమీక్ష చేశారు. పోలీస్ శాఖ వారు హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా బందోబస్తు చూసుకోవాలని ఆదేశించారు ఆలయ పరిసరాలను ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దాలని తెలిపారు ముందుగా ఆలయ అధికారులు ఆలయ పండితులు పూర్ణకుంభంతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ కే నరసింహ అదనపు కలెక్టర్ కె సీతారామారావు ఆర్డీవోలు శ్రీనివాసులు సూర్యనారాయణ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయకుమార్ ఈవో జ్యోతి జిల్లా అధికారులు పాల్గొన్నారు



# మొక్కల పెంపకం పై దృష్టి సారించాలి



**నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త :**

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ నిర్వాహకులను కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, దున్నా మనిషా ప్రదీప్, పోలేబోయిన విజయ నాగరాజు, గుండు మహీంద్ర ప్రసాద్, కాసాని గోపినాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పల్లపు శ్రీను, గుండు చిన్న శ్రీను, యలక సంజీవ రెడ్డి, మోలాన, తరుణ్ రెడ్డి, టిఏ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లక్ష్మి, అలివేలమ్మ, శ్రీలేఖ, నాగలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్ కు భంగం...



**కోదాడ, జనవరి 20, ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాలు గంజాయి వినియోగంతో మానసిక శారీరక ఆరోగ్యాలలో లోపాలు ఏర్పడి భవిష్యత్తు అంధకారమయంగా మారుతుందని సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఏర్పాటుచేసిన కళాజాత సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలను జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. దీనికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని, మాదక ద్రవ్యాలు వినియోగిస్తే సమాజంలో ఉనికి కోల్పోతారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాలను ప్రజల చెంతకు చేరేలా కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ అల్సకాని భవానీ శరభయ్య, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు గడ్డం ఉదయ్, మాగి శంకర్, గంట బిక్షపతి, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కొందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి



**చిలుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మండలంలో వివిధ పత్రిక మీడియా రంగాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎస్ఐ హనుమాన్ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల వాహనదారులకు పరంగా పలు సూచనలు సలహాలు ఇచ్చి అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు రోడ్డు ప్రయాణ సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాహనదారులు అతివేగం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని అన్నారు. ఈ అంశాలపై సమాజానికి తెలిసే విధంగా జర్నలిస్టులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు కొల్లు బ్రహ్మం చారి, గురువయ్య, శ్రీను, చిరంజీవి, కిట్టు, కృష్ణమూర్తి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## అరాచకాలపై నిరసన ప్రదర్శన



**నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త :**

నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులు, అక్రమ కేసులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 24 న కోదాడ పట్టణ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లా నర్సి రెడ్డి ప్రకటించారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ముందు ఉంచిన సమస్యలు పరిష్కరించాలన్నారు. పోలీసుల వేధింపులు ఆపాలన్నారు. దళిత యువకుడు కర్ల రాజేష్ను పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేసి, అతని మృతికి కారణమైన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అధికార పార్టీ వారు దాడులు చేస్తూ, తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అన్నారు. కోదాడలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇచ్చి, డబుల్ బెడ్రూం ఇళ్లను స్వాధీనం చేయాలని కోరారు. కోదాడ పెద్ద చెరువు ఆక్రమణల పేరుతో నోటీసులు ఇచ్చి పేదలను ఇబ్బంది పెట్టడం సరైంది కాదని అన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి నడిగూడెం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులు మరియు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరెడ్డి, బోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, కాసాని సతీష్, పోలంపల్లి వెంకన్న, ఎస్.కె. జానీ పాషా, కురాకుల కృష్ణమూర్తి, బడుగుల వెంకటేష్, బడేటి శ్రీనివాస్, పోటు ప్రసాద్, కాసాని సతీష్, జలీల్ , గుండు శీను మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, ఏకో నారాయణ, ఎస్.కె. బుడ్ సాహెబ్, పోలిబోయిన నాగరాజు, గునుగుంట్ల నరేష్ దున్న రవి నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త**

:రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పోలీస్ అధికారులు అన్నారు. స్థానికంగా మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేగంగా ప్రయాణించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని అన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, ఏపూరి సుధీర్, గుండు విజయరామరావు, భారత రాష్ట్ర సమితి నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉపేందర్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.




## నర్సరీ ఏర్పాటు పనులు ప్రారంభం



**నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం గ్రామంలో నర్సరీ ఏర్పాటు పనులను మంగళవారం సర్పంచ్ వెంపటి రామారావు ప్రారంభించారు. నర్సరీలో ఐదు వేల మొక్కలను పెంచేందుకుగాను నర్సరీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జూన్, జూలై మాసాల్లో వనమహోత్సవం ప్రారంభం కానున్న నేపథ్యంలో నర్సరీలో మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. వివిధ రకాల పండ్లు, పూల మొక్కలను పెంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, జంపాల వెంకన్న, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఏఈగా ఎస్వి గణేష్

**నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త**

:నడిగూడెం మండల విద్యుత్ శాఖ ఏఈగా ఎస్.వి. గణేష్ మంగళవారం పదవి బాధ్యతలను చేపట్టారు. మహబూబ్నగర్ జిల్లాలో సబ్ ఇంజనీర్ గా పనిచేస్తూ పదోన్నతిపై నడిగూడెం విద్యుత్ శాఖ ఏఈ గా వచ్చారు. ఏఈగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విద్యుత్తు సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులంతా ఆయనను అభినందించారు. ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని గణేష్ అన్నారు.

## నేడు ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్స్

**నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త :**

నేడు ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 21, 22 న ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ రెండు రోజులు జరుగుతాయి. ఆయా కళాశాలల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. అదేవిధంగా ఈనెల 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, ఈనెల 24న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. 20 మార్కులకు ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. మిగిలిన 80 మార్కులకు థియరీ పరీక్ష ప్రశ్నాపత్రం ఇస్తారు. నేడు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో, కేజీబీవీ, గురుకుల కళాశాలల్లో, మోడల్ స్కూల్స్ లో ఆంగ్లం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**చిలుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ బి, హనుమాన్ మంగళవారం వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త జాతీయ దినపత్రిక సమాజంలో నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో పత్రికల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వార్త కృషి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి**

**గుర్రంపోడు జనవరి 20 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి వార్త దినపత్రిక ఎంతగానో కృషి చేస్తుందని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గుర్రంపోడు మండలంలోని పాశంవారి గూడెం గ్రామంలో వార్త దినపత్రిక రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. తెలుగు పత్రిక రంగంలో వార్త దినపత్రిక ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తుందన్నారు. పాఠకుల అభిమానంతో వార్త దినపత్రిక మరింత ముందుకు సాగాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, ముక్కపల్లి సర్పంచ్ అందుగుల శ్రీనయ్య, మేక రఘుపతి రెడ్డి, పాల్వాయి గిరి, శ్రీనివాస్ గౌడ్, వార్డ్ నెంబర్లు నల్ల నందు, కొండ్ర పల్లి గిరి, కర్ణాకర్ రెడ్డి పాల్వాయి మాజీ ఎంపిటిసి నల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

# హరీష్ రావుకు నోటీసులు ఇవ్వడంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారో



**కోగుర్రంపోడు, జనవరి 20, ప్రభాతవార్త:**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున ఆందోళన చేపట్టాయి. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, మండల పార్టీ అధ్యక్షులు నాగలవంచ తిరుపతిరావు, రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ దేవరకొండ ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగలవంచ తిరుపతిరావు మాట్లాడుతూ.."కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. అసెంబ్లీలో ప్రజా గొంతుకగా నిలుస్తున్న హరీష్ రావును ఎదుర్కోలేక, అక్రమ నోటీసులతో భయపెట్టాలని చూడటం హేయమైన చర్య. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరు. తక్షణమే హరీష్ రావుకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో పాలన కుంటుపడిందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు తెరలేపిందని ధ్వజమెత్తారు. హరీష్ రావు లాంటి నిఖార్సైన నాయకుడికి అండగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రహదారిపై బైఠాయించి నిరసన తెలపడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనకారులను సర్దిచెప్పారు.

# ఫైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుర్రంపోడు, జనవరి 20, ప్రభాతవార్త:**

సైబర్ నేరాలు పైన అప్రమత్తతే సరైన ఆయుధం అని సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మీ నారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గారి సూచనల మేరకు సైబర్ నేరాల పైన నల్లగొండ సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో మంగళవారం గుర్రంపోడు మండలం, నల్లగొండ జిల్లాలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వల్ల కలిగే నష్టాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే నకిలీ జాబ్ ఫ్రాడ్‌లు, ఓటీపీ షేరింగ్ ద్వారా జరిగే మోసాలు వంటి అంశాలపై డీ4సీ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తెలియని లింకులు క్లిక్ చేయరాదని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్



చేయకూడదని, సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ ఎస్.ఐ బి.రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడల్లో పాల్గొనండి



**త్రిపురారం, జనవరి 20. ప్రభాతవార్త:.**

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో ఔత్సాహికులైన క్రీడాకారులందరూ పాల్గొనాలని మండలసీఎం కప్ క్రీడా నిర్వహణ కమిటీ చైర్మన్, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మంగళవారం ఆమె స్థానికంగా క్రీడల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ క్రీడలలో భాగంగా ఈనెల 21 నుండి 23 వరకు గ్రామస్థాయిలో 18 ఏళ్లలోపు యువతీ, యువకులు కబడ్డీ, ఫుట్ బాల్, ఖోఖో, యోగా తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు సీఎం కప్ క్రీడల నిర్వాణ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంతర్జాలంలో లాగిన్ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రీడల్లో విజేతలు అయిన వారు ఈనెల 28 నుండి 31 వరకు మండల స్థాయిలోనిర్వహించే పోటీల్లో పాల్గొనాలన్నారు. ఆమె వెంట ఎంఈఓ. రామావత్ రవి నాయక్, ఇన్చార్జి ఎంపీ ఓ షేక్ జాఫర్, పీఈటీలు కరుణాకర్ రెడ్డి, పంచాయతి కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్,, అనిత, అబ్జుల్, సతీష్ రెడ్డి, నూనె నిరంజన్, పరందాములు, అవినాష్ తదితరులున్నారు.

# శివాలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**హలియా, ప్రభాతవార్త, జనవరి 20:**

శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత జడ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవ కళ్యాణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం కరపత్రాలను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక కళ్యాణ కోసం నిర్మాణం చేసిన శివాలయం కావున ఈనెల 25, 26న లో జరుగు పార్వతి సమేత జడల రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, య డవెల్లి నరేందర్ రెడ్డి, , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, పొదిలి కృష్ణ , పిల్లి ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు పుట్ట శ్రీనివాస్, నాగరాజు, కర్ణ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేత

**జాజిరెడ్డిగూడెం, జనవరి 20 (ప్రభాత వార్త):**



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన కుంట్ల విజయమ్మకు మంజూరైన రూ.24,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్‌ను ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల మాజీ పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, మందడి పూర్ణచంద్రా రెడ్డి బాధితురాలికి అందజేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేములకొండ బిక్షం సతీమణి వేములకొండ కనకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిడి వెంకట్ రెడ్డి, కుక్కడపు సైదులు, గంగదారి శ్రీనివాస్, బచ్చటి ప్రవీణ్, వార్డు సభ్యులు సూరారపు శ్రీను, కన్నెబోయిన ఉపేందర్, రాచకొండ వీరభద్రం, మాదం వీరారెడ్డి, వెంకటాద్రి, వెన్నమళ్ళ వెంకటయ్య, వెన్నమళ్ళ నర్సింహ, కుంట్ల మల్లారెడ్డి, బొరోజు రవి, మెతుకు ప్రభాకర్ రెడ్డి, సూరారపు సురేష్, పిచ్చి రెడ్డి, కుక్కడపు ముత్తయ్య, గంగాధరి శ్రీరాములు, అరే అశోక్, యాదగిరి రెడ్డి, గంగాధరి వెంకన్న, కర్ణాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య ఘనంగా వీరప్రసాద్ యాదవ్ జన్మదినోత్సవం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 20 (ప్రభాత వార్త)**

: తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం అర్వపల్లి గ్రామంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఆత్మీయుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు వీరప్రసాద్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులిచర్ల ప్రభు యాదవ్, కడారి నరేష్, రవీందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెల మల్లేష్, వై శ్రీకాంత్, బత్తుల వెంకటేష్, వెంకన్న, పెద్దయ్య, లింగయ్యతో పాటు ముఖ్య కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# మండల గ్రామ పాలన అధికారుల కమిటీ ఎన్నికలు

**బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త**



:మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లా కమిటీ సమక్షంలో గ్రామ పాలన అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పాలన అధికారుల సంఘం మండల అధ్యక్షుడుగా గజం సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా చక్రపాణి, అసోసియేట్ ప్రెసిడెంట్ డి. నరసింహులు, ఉపాధ్యక్షులుగా మోనిక, కోశాధికారిగా యన్. శ్రీలత ఈసీ మెంబర్స్ గా రాజమణి, సుమిత్ర ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పాలన అధికారుల సంఘం మండల అధ్యక్షుడు గజం సత్తయ్య మాట్లాడుతూ అందరూ అధికారులతో సమన్వయంతో కలుపుకోని గ్రామ పాలన అధికారుల సమస్యలపై ప్రతి విషయంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి. ధన్ వంతు, జిల్లా కోశాధికారి బానోతు సురేష్, అసోసియేట్ అధ్యక్షులు పసుల రమేష్, ఈసీ సభ్యులు గా సుజాత, టీజీఆర్ఎస్ఏ మహిళా అధ్యక్షురాలు కే. బాలమణి, మండల గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సమావేశం



**చండూరు, జనవరి20, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటిలో మున్సిపల్ ఎన్నికల సమావేశాన్ని మంగళవారం స్థానిక చంద్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ కర్నాటి ధనంజయ హాజరయ్యారు. కార్యక్రమంలో ఎన్నికల కన్వీనర్ బొబ్బిల మురళి మనోహర్‌రెడ్డి, కో కన్వీనర్లు తడకమల్ల శ్రీధర్, వరికుప్పల యాదగిరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో పోటీ చేసి అత్యధిక వార్డులలో బిజెపిని గెలిపించి మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూతురాజ్ శ్రీహరి, జిల్లా నాయకులు మంచుకొండ రామ్మూర్తి, సోమ నరసింహ, అన్నపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, పేర్ల గణేష్ సముద్రాల వెంకటేశ్వర, రావిరాల శ్రీను, బిజిలి యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి, సీనియర్ నాయకులు బొబ్బిలి శివ, చన్నగాని శేఖర్, చెరుపల్లి కృష్ణ, దోటి కిరణ్, పున్నార్ అరుణోదయ, గన్నవరం నాగరాజు, గోల్కొండ వినోద్ కుమార్, కొండ్రెడ్డి సురేష్, కొల్లూరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

### దాడి ఘటనలో పదిమంది నిందితుల రిమాండ్

**చింతలపాలెం (ప్రభాతవార్త)డిసెంబర్ 20 :**



చట్టాన్ని ఉల్లంఘిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఒకరిపై ఒకరు భౌతిక దాడులకు పాల్పడితే రౌడీ షీటర్ పెట్టడం, పిడి యాక్ట్ నమోదు చేయడం లాంటి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అని మంగాళవారం కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ నెల 16 వ తేదీన చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధి తమ్మారం గ్రామంలో ఇద్దరు యువకులపై ఆ గ్రామంలోని తిరుపతమ్మ గుడి సమీపంలో, తిమ్మిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పై ఆయుధం, రాయి, కర్రలతో అదే గ్రామానికి చెందిన కొంత మంది గుంపుగా దాడి చేశారని, ఈ సంఘటనను వీడియో తీస్తున్న సూరగాని మహేష్ పై కూడా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో పదిమంది నిందితులని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు వివరాలు వెల్లడించారు. ఈ ఘటనకు సంబందించి చింతలపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈ కేసులో ఇప్పటివరకు 18 మంది నిందితులుగా గుర్తించడం జరిగినదని, కేసు దర్యాప్తులో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు 20 వ తేదీ మంగళవారం రోజు దర్యాప్తులో నిందితులుగా గుర్తించబడిన 10 మంది వ్యక్తులను మెళ్లచేరువు శివారులో అదుపులోకి తీసుకుని న్యాయస్థానం నందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడమైనదన్నారు. మిగతా 8 మంది పరారీలో ఉన్నారని త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. గ్రామ ప్రజలు వర్గ విభేదాలు, కక్షలు, గుంపులుగా ఏర్పడి దాడులు చేసుకోవడం, ఆయుధాలతో హింసకు పాల్పడటం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించచబడవన్నారు. గ్రామంలో శాంతి, వాతా వరణం కొనసాగేందుకు ప్రతి పౌరుడు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు మంత్రి కృతజ్ఞతలు

**రాజాపేట, జనవరి20, ప్రభాతవార్త:**

చల్లూరు మీదుగా బీటీ డబుల్ రోడ్డు మంజూరి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పిన సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య దంపతులు మంత్రి కోమటిరెడ్డి కి మంగళవారం ప్రత్యేకంగా జ్ఞాపికను అందజేశారు. ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ద్వారా కలిశారు. రఘునాథపురం నుండి చల్లూరు మీదుగా వీరారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్ మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, పనులను వేగవంతం చేయాలని మంత్రి ని కోరారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆశిస్తున్నామన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్..



**చింతపల్లి, జనవరి20, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నదని కుర్మపల్లి గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26లో భాగంగా కుర్మపల్లి క్లస్టర్ స్థాయి టోర్నమెంట్‌ను మంగళవారం కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కట్టా మహేష్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ ఏ ఒక్కరి సొత్తు కాదని, ప్రతిభను నిరూపించుకునేందుకు అవకాశాలు రావాలి, వేదికలు కావాలి, అంతకుమించి మంచి ప్రోత్సాహం ఉండాలి అని అన్నారు. గ్రామీణస్థాయిలో విశేష ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎందరో ఉన్నారని, వారందరినీ ప్రోత్సహించేందుకు రాష్ట్ర సర్కార్ సిఎం కప్‌ను వేదిక చేసిందన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో టాలెంట్‌ను వెలికితీసేందుకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లోని మూడు దశల్లో ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశం కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశం అన్నారు. కుర్మపల్లి క్లస్టర్ లెవెల్ టోర్నమెంట్‌లో క్రిష్టారాయనినిపల్లి, పీకే మల్లేపల్లి, ఎం. మల్లేపల్లి, సాయిరెడ్డి గూడెం, కుర్మపల్లి గ్రామాల నుండి ఆన్లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, క్రమశిక్షణతో కూడిన పోటీలు జరగడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మచారీ, గ్రామ సెక్రటరీ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కొండమల్లేపల్లి, జనవరి20, ప్రభాతవార్త:**



శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కొండమల్లెపల్లిలోగల వాసవి కన్యకా పరమేశ్వరిదేవి దేవాలయం నందు వేంచేసి ఉన్న వాసవి అమ్మవారికి అభిషేకం, కుంకుమ అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విఎన్ నేలంటి వెంకటేశ్వర్లు, గారుకోశాధికారి మిరియాల నరేష్ , ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గోవిందు కొండయ్య, బండారు రాము, మిర్యాల శ్రీనివాస్, రాచమల్ల నరసింహ, బూరుగు హరిప్రసాద్, వాసా తిరుపతయ్య, విడియాల రామయ్య, దాచేపల్లి వెంకటేశ్వర్లు, మహిళలు భారతమ్మ, నీరజ, రత్నకుమారి, స్వాతి, ధనలక్షి ్మ, జ్యోతి, శోభారాణి, పద్మ, నర్సమ్మ, పలువురు ప్రముఖులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేశారు.

## ఎమ్మెల్యే పద్మావతి పై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవాలి

**ి మునగాల, జనవరి 20, ప్రభాతవార్త**

: కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి పై, మరియు కాంగ్రెస్ పార్టీపై మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్థంపర్థం లేని నిందారోపణలు చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని తక్షణమే వారి వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గత వారం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు లింగయ్య గడ్డివాము దగ్ధమైన సంఘటనపై స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శల పేరుతో ఒక్కచోట చేరి, జరిగిన సంఘటనను అధికార పార్టీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అంటగట్టి ఆధారాలు లేని మాటలు మాట్లాడటం సరైనది కాదని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని కావాలని రాజకీయ ఘర్షణలు మరియు గొడవల్ని రెచ్చగొట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని తమ ప్రభుత్వ పాలనలో అలాంటి వాటికి చోటు లేదని, మండల ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు,




## బెల్ట్ షాపులపై అవగాహన కార్యక్రమం




**మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 20 ప్రభాతవా**

గ్ర్రామ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గ్రామ యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి బెల్ట్ షాపుల వల్ల సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బెల్ట్ షాపుల కారణంగా అనేక యువకులు జీవితంలో తీవ్రంగా నష్టపోతున్నారని, పచ్చని సంసారాలు బూడిద పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసలైన కుటుంబాల్లో పిల్లల భవిష్యత్తు దెబ్బతింటోందని, చదువు మరియు ఆర్థికంగా వారు వెనుకబడిపోతున్నారని పేర్కొన్నారు. సమాజంలో వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం దక్కకుండా పోతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ పరిస్థితులను మార్చాలంటే గ్రామాల్లో ఉన్న అన్ని బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం ప్రజలంతా కలిసి మద్య వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్య గ్రామ సర్పంచ్ రావుల రమేష్, బిజెపి మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

## కంటి ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం....



**చింతపల్లి, జనవరి20, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రానికి చెందిన అధిమల్ల సైదులు కుమారుడు అదిమల్ల సాయి (21)రెండు కళ్ల ఆపరేషన్‌కు బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్ 40వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయి వచ్చిన సాయిని మంగళవారం ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు రమేష్ నాయక్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల శంకర్. అశోక్. ఉప్పల యాదయ్య. ఖలేదు. నర్సింహ. భాస్కర శర్మ. మసారీ పెద్దయ్య. కృష్ణయ్య. నల్లబెల్లి లాలయ్య, నాగేటి వెంకటేష్, మధు, విష్ణు భాస్కర. స్వామి సిద్ది స్వామి. జ్ఞానేస్. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షకు వెసులుబాటు

**కొండమల్లేపల్లి, జనవరి20, ప్రభాతవార్త:**

ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ నెల22న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష రాయల్సి ఉండగా, అదే రోజు జెఈఈ మెయిన్స్ పరీక్ష ఉండటంతో రెండు పరీక్షలు ఒకే రోజు రావడంతో పలువురు విద్యార్థులు ఆంధోళ చెందుతుండటంతో ,వారి సౌకర్యార్థం ఇంటర్‌బోర్డు వెసులుబాటు కల్పించింది. ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఈ నెల 23వ తేదీన రాసుకునే అవకాశం ఇచ్చినట్లు ఇంటర్‌బోర్డు జాయింట్ జెక్రటరీ మోహన్ తెలిపారు. విద్యార్థులు ఏ మాత్రం ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని ,ప్రశాంతంగా రెండు పరీక్షలు రాసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

# సిపిఆర్ చేసి హార్ట్ ఎటాక్ నుంచి కాపాడవచ్చు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 20

సిపిఆర్ చేసి హార్ట్ ఎటాక్ నుంచి కాపాడవచ్చు అని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సామాజిక అవగాహన, ఆరోగ్య చైతన్యం, ముఖ్యంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్, డి డి ఓ మరియు డి వై యస్ ఓ తెలంగాణకు చెందిన జి. నర్సింహ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, యువత సామాజిక బాధ్యతను గుర్తించి సేవాభావంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవలు అందించవచ్చని సూచించారు. ఏపీ ఏఐ నల్లగొండ నిఖత్ ఉన్నిసా మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణలో అవగాహన ఎంత కీలకమో వివరించారు. ముఖ్యంగా యువతలో సరైన సమాచారం ద్వారా అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా డా. కలారి సంతోష్ కుమార్ (సీనియర్ ట్రైనర్, హైదరాబాద్) మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు సి పి ర్ ద్వారా ఏ విధంగా కాపాడాలో తెలియజేశారు. హెచ్ఐవీ /ఎయిడ్స్ పై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించి, వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షల ప్రాముఖ్యతను సులభంగా వివరించారు. అలాగే దేవయ్య ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, హైదరాబాద్ ప్రతినిధులు విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వెంకట్ రమణ రెడ్డి మాట్లాడుతూ,



ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములవుతున్నారని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని చెప్పారు. ప్రొఫెసర్ రవి అలువాల రిజిస్ట్రార్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ,ముఖ్య ప్రసంగం చేస్తూ విశ్వవిద్యాలయం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను సమాజంలో ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఎర్ర బుచ్చయ్య మరణానికి దిగ్భ్రాంతి వ్యక్తం

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్



**శాలిగౌరారం ప్రభాతవార్త జనవరి 20** శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షులు కీ .శే.లు ఎర్ర బుచ్చయ్య అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ భౌతిక ఖాయంపై పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట గ్రామ సర్పంచ్ నరసింహ మాజీ సర్పంచ్ మాతంగి శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఇబ్రహీం మండల నాయకులు గద్దాసు లింగయ్య లింగాల శేఖర్ పాల్గొన్నారు

## హుండీ ఆదాయం 32 లక్షలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 20



ప్రసిద్ధ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో భక్తులు స్వామి అమ్మవార్లకు గత 52 రోజుల్లో సమర్పించిన కానుకల హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. మంగళవారం రోజున గట్టు కింది అమ్మవారి ఆలయ హుండీలు, గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించగా గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీ రూ.3,85,695/లు ఆదాయమ, గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయం హుండీ ఆదాయము రూ.28,98,762/లు మొత్తం 52 రోజులకు గాను 32,84,457/లు ( అక్షరాల ముప్పై రెండు లక్షల యానబై నాలుగు వేల నాలుగు వందల యాభై ఏడు ) వచ్చి యున్నాయని ఆలే కార్య నిర్వహణ అధికారి మోహన్ బాబు తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎస్ మోహన్ బాబు, దేవాదాయశాఖ, ధర్మాదాయ శాఖ పరిశీలకులు సుమతి, ఇన్స్పెక్టర్, నందిగామ శ్రీ దుర్గా శివ సాయి సేవా సమితి సభ్యులు, హెచ్. డి. ఎఫ్. సి నల్లగొండ బ్రాంచ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

హుజూర్ నగర్ రూరల్, జనవరి 20 ,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీను, ఉపసర్పంచ్ కాల్వ వీరేశ్వర రావు లు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కాల్వ ముసలయ్య , నరసమ్మల దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన రెండు కుంటల స్థలంలో రూ.20 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో ఈ నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బ్ల్యూఎస్ ఏఈ మోనిక, మాజీ ఎంపీటీసీ చీకూరి రాజారావు, వెలిశెట్టి బ్రహ్మం, వెంకటేశ్వరరావు ,ఉపేందర్, నాగేశ్వరరావు,హనుమంతరావు, గ్రామ కార్యదర్శి ఇందిరా, గ్రామ ప్రజలు ,నాయకులు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు నోటీసులు దుర్మార్గపు చర్య

హరీష్ అన్న సేవా సమితి రాష్ట్ర కోర్డినేటర్ గుండాల మల్లేష్ గౌడ్



**కట్టంగూర్, జనవరి 20, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇస్తే తెలంగాణ సమాజం అంత కదిలి వస్తుందని టిఆర్ఎస్ జిల్లా నాయకులు, హరీష్ అన్న సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ గుండాల మల్లేష్ గౌడ్ హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకులకు, హరీష్ రావు లాంటి మచ్చలేని నాయకులకు ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని విచారణలకు పిలిచినా ఒరిగేదేమీ లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని మల్లేష్ గౌడ్ హెచ్చరించారు. మీ తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ భయపడదు.. హరీష్ రావు ప్రజల మనిషి.. కెసిఆర్ నాయకత్వం లో.. నిబద్ధతో. పని చేసిన నాయకుడు.. హరీష్ రావుని కేసు ల పేరుతో.. నోటీసులతో.. బెదిరిస్తే యావత్ తెలంగాణ ప్రజలు. చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## నూతనంగా ఎంపికైన ధర్మకర్తలకు చిరు సన్మానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 20



నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో భక్తులకు బంగారంగా కొలువైయున్న శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తలుగా నార్కట్పల్లి వాసులు ఇడుకుళ్ళ సంపత్ కుమార్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎంపికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేసిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మాజీ మండలఅధ్యక్షుడు సట్టు సత్తయ్య, ఆరో వార్డు మెంబర్ బకరం జనార్ధన్. ఈ సందర్భంగా వారికి శాలువతో చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల దేవేందర్, బొజ్జ నాగరాజు, రాకేష్, చిన్న, నవీన్, శివ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 20



ఉమ్మడి నల్గొండ జిల్లా లో ఉన్న ఏకైక విశ్వవిద్యాలయం మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో న్యాయ విద్య (లా), పార్మసి, కళాశాలలు మంజూరు చేపించి నల్గొండ జిల్లా విద్యార్థుల కల నెరవేర్చిన నల్గొండ జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్ర పటానికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ నల్గొండ జిల్లా నాయకులు అల్లి అంజన్ యాదవ్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం జిల్లా నాయకులు బైరు ప్రసాద్ గౌడ్, మండల అధ్యక్షులు సాయి గౌడ్, యూనివర్సిటీ నాయకులు ప్రణీత్ రెడ్డి, వినయ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ నాయకులు నిఖిల్ గౌడ్, అనుముల పురి గొయల్, బచ్చలకూరి హర్షవర్ధన్, కోటి, పరమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సాయం

**హుజూర్ నగర్ రూరల్ ,జనవరి 20 ,ప్రభాతవార్త :** మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుంజ చిన్న బ్బులు ఇటీవల మరణించాడు .మంగళవారం ఆయన కుటుంబాన్ని బిఆర్ ఎస్ నాయకులు షేక్ అలీ



పరామర్శించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. అనంతరం చిన్నబ్బులు కుటుంబ సభ్యులకు అలీ 50 కేజీల బియ్యం, కోదాడ ప్రగతి బజాజ్ మేనేజర్ శరత్ 50 కేజీల బియ్యం తోపాటు గ్రామానికి చెందిన కీర్తి వీరబాబు 15 కేజీల నూనె డబ్బాను అందజేశారు. కార్య క్రమంలో బూరుగడ్డ మాచవరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

# అరైవ్ అలైవ్-2026 కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు

రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదు
ప్రతి పౌరుదు బాధ్యత
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,





**నల్గొండ .ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 20** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో" అరైవ్ అలైవ్ (త్త్పుృ త్త్రి - 2026)" కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, యువత, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నల్గొండ జిల్లా పరిధిలో గత సంవత్సరం నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 900 నుంచి 950 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో దాదాపు 360 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల్లో సుమారు 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనమని స్పష్టం చేశారు.అలాగే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలను ఎస్పీ వివరించారు. ఇవన్నీ నియంత్రిస్తే ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.18 సంవత్సరాలు నిండకముందే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కేవలం డ్రైవర్‌కే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే తాము సురక్షితంగా ఉండటమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారవుతామని అన్నారు. పోలీసులు శిక్షించడానికి కాదు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు.ఈ అవగాహనా సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తక్షణ ప్రాథమిక చికిత్సలో భాగంగా డాక్టర్ ద్వారా సీపీఆర్ (దిశిళి) పై అవగాహన కల్పించబడింది.ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్‌బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివారెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బి సీఐ రాము, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, 2 టౌన్ ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్ఐ సైదా బాబు,ఆర్టీసీ డియం డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.




# జాతీయ జూడో పోటీల కోసం క్రీడాకారిణి రమ్యకు రూ.15,000 ఆర్థిక సహాయం

కలెక్టర్ ఆదేశాలతో డివైఎస్ఓ అక్బర్ అలీ తక్షణ చర్య



**నల్గొండ టౌన్ జనవరి 20, ప్రభాత వార్త:** నల్లగొండ జిల్లా తరఫున వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ జూడో ఛాంపియన్ షిప్‌లో పాల్గొని స్వర్ణ పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సపావత్ రమ్య కోల్‌కతాలో జనవరి 23 నుండి 25 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు వినతిపత్రం ద్వారా కోరారు. రమ్య విజయం నల్లగొండ జిల్లాకు గర్వకారణమని గుర్తించిన కలెక్టర్ ఆమె జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ నల్లగొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అక్బర్ అలీ తక్షణమే సహాయం అందించేలా ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు, నల్లగొండ జిల్లా క్రీడల ప్రాధికార సంస్థ పరిధిలో డివైఎస్ఓ అక్బర్ అలీ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మజీద్ అలీ సమక్షంలో రమ్యకు రూ.15,000/ ఆర్థిక సహాయంగా చెక్కును అందజేశారు. కలెక్టర్ ఆదేశాలపై డివైఎస్ఓ తీసుకున్న త్వరిత చర్యగా దీనిని అందరూ అభినందించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా జూడో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ పర్వేజ్, వైస్ ప్రెసిడెంట్ అశ్రఫ్, అంజనేయులు తెలంగాణ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, డివైఎస్ఓ అక్బర్ అలీ గారికి, అలాగే నల్లగొండ జిల్లా క్రీడల ప్రాధికార సంస్థ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి సహకారం ఎంతో ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి స్టాటిక్ సర్వైలెన్స్ టీంల పాత్ర అత్యంత కీలకం

జిల్లా కలెక్టర్, బి చంద్రశేఖర్



మంగళవారం ఆయన ఉదయాదిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ,ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతో సమావేశం నిర్వహించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎఫ్ఎస్‌టి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. బృందాల నిర్వా?బాధ్యతలు ఎలా నిర్వహిస్తారు? డబ్బు, మద్యం పట్టుబడితే ఎలా సీజ్ చేస్తారో? ఆయా బృందాలను అడిగి తెలుసుకున్నారు . మున్సిపల్ ఎన్నికల హ్యాండ్ బుక్ ఒకటి పది సార్లు చూసుకొవాలని,అవసరమైతే మున్సిపల్ కమిషనర్ సలహాలను తీసుకొవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఏవైనా సమస్యలు ఉంటే గ్రూప్ ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. ఉద్యోగులు ఎన్నికలలో రాజకీయ పార్టీలకు సహాయం చేసిన ,ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి అప్రమత్తతతో పనిచేస్తుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతను బలోపేతం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు. కలగకుండా చూడాలని, పెళ్లిళ్ల సమయంలో, ఆస్పత్రికి వెళ్లే వారి సమయం లో ఉదాసీనతతో వ్యవహరించాలని, నగదు, మద్యం పట్టు బడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు . విధులను పారదర్శంగా నిర్వ హించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, జెడ్పిసిఈఓ బి .శ్రీనివాసరావు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హాజరయ్యారు.

# పి ఆర్ టి యు తెలంగాణకు రాజీనామా చేసిన బాల్ రెడ్డి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 20** పి ఆర్ టి యు తెలంగాణ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఈ మేరకు పార్టీ అధ్యక్షునికి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.తన వృత్తిగత కారణల వల్ల సంఘానికి సంఘ కార్యకలాపాలకు పూర్తి సమయం ఇవ్వలేక పోతున్నాని కావున సంఘానికి, సంఘ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాని తెలిపారు. ఇంతవరకు తనకు సహకరించిన సంఘ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బాలిక విద్యను ప్రోత్సహించడమే బాల్యవివాహాలను అరికట్టేందుకు పరిష్కారం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి జనవరి 20** మంగళవారం ఆయన కలెక్టరేట్ ప్రాంగణంలో "ఆశ్రిత" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొం దించాలనే లక్ష్యంతో "జాగ్రత్త" పేరుతో రూపొందించిన బాల్య వివాహాల విముక్తి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో ఆదర్శ భావాలు, అభివృద్ధి చెందుతున్న సమయంలో బాల్యవివాహాలలాంటి సామాజిక రుగ్మతలు ఉండరాదని కలెక్టర్ అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందే బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమే కాక, నేరమని, ఈ చర్యలు బాలల భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా, వారి ఆరోగ్యం, విద్య, హక్కులపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు.బాల్యవివాహాలు జరగకుండా ఉండాలంటే చదువు ఒకటే మార్గమని, విద్య పట్ల పిల్లలకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులలో మార్పు రావాలన్నారు. బాల్యా వివాహాల నిరోధక చట్టం ప్రకారం బాల్య వివాహాలు నేరమని, ఎవరు బాల్య వివాహాలు చేసిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించి బాల్యవివాహాలను అడ్డుకోవాలని కోరారు.బాల్యవివాహల నిర్మూలనకు రూపొందించిన ప్రచార రథం జిల్లా వ్యాప్తంగా గ్రామాలు , మండలాల్లో తిరుగుతూ పాటలు, నినాదాలు, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, సీడీపీవో హరిత,ఆశ్రిత స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ నాగరాజు, గణేష్, చింతకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## కులాంతర పెళ్లి ముచ్చట

### ఆరేళ్లుగా ఆగిన ఆర్థిక సాయం

### కోట్లల్లో పేరుకుపోతున్న బకాయిలు

### లబ్ధిదారులకు తప్పని తిప్పలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:రాష్ట్రంలో కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక ప్రోత్సాహక పథకం అమలులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. అనేక మంది దంపతులు దరఖాస్తు చేసుకుని ఆరేళ్లు గడిచినా ఇప్పటికీ సాయం అందక ఎదురుచూపులు చూస్తున్నారు.ప్రతి దరఖాస్తుకు నిర్ణయించిన ప్రోత్సాహక మొత్తం విడుదల కాకపోవడంతో బకాయిలు కోట్ల రూపాయల్లో పేరుకుపోతున్నాయి. దరఖాస్తులు సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నా, మంజూరు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటం వల్ల లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.సర్టిఫికెట్లు, ధ్రువపత్రాలు సమర్పించినప్పటికీ చెల్లింపులు ఆలస్యం కావడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. పథకం లక్ష్యం మంచిదైనా, అమలులో ఉన్న లోపాల వల్ల లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదని సామాజిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాంతరవివాహాలను ప్రోత్సహిస్తున్నాయి. షెడ్యూల్ కులాలకు చెందినవారు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారిని వివాహం చేసుకుంటే ప్రభుత్వం కులాంతర ప్రోత్సాహం అందిస్తుంది. వాస్తవంగా గతంలో కులాంతర వివాహం చేసుకుంటే ప్రభుత్వ నుంచి 50 వేలు ఆర్థిక సాయం అందేది .అదే 2019 సంవత్సరం నుంచి అదే ఆర్థిక సాయాన్ని రెండు లక్షల 50 వేల రూపాయలకు పెంచింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 141 మంది లబ్ధిదారులకు కులాంతర వివాహ ప్రోత్సాహ్నక ఆగిపోయింది. ఇందులో 2019 20 ఆర్థిక సంవత్సరంలో ఆరుగురికి ,202021 ఆర్థిక సంవత్సరంలో 37 మందికి ,2021 22 ఆర్థిక సంవత్సరంలో 36 మందికి, 2022 2023 ఆర్థిక సంవత్సరంలో 27 మందికి, 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 మందికి ,2024 2025 ఆర్థిక సంవత్సరంలో 15 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహ్నక అందాల్సి ఉంది.ఈ పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి, భవిష్యత్తులో ఆలస్యం జరగకుండా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని బాధిత దంపతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త:

108 అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీబీనగర్ 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు రవికుమార్, మహేష్, పైలెట్ లు రాఘవేంద్ర, చిన్న కుమార్ లు కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వారు 108 అంబులెన్స్ కోసం బాధితులు ఫోన్ చేస్తే క్షణంలో సంఘటన స్థలాన్ని చేరుకొని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులకు అంబులెన్స్ లోనే మెరుగైన ప్రాథమిక వైద్యం అందిస్తూనే, సకాలంలో ఆసుపత్రికి చేర్చుతున్నట్లు తెలిపారు. అంబులెన్స్ లో శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, సకాలంలో ఆసుపత్రికి చేర్చే విధంగా సురక్షి తంగా వాహనం నడపగలిగే పైలెట్ లు ఉన్నారని తెలిపారు. 108 అంబులెన్స్ లో అవసరమైన అన్ని రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, గ్లూకో మీటర్, బిపి ఆపరేటర్, ధర్మామీటర్,




క్రిమిసంహారక ఇతర మందులు తాగిన వారికి సెక్షన్ ఆపరేటర్, గుండెపోటు బాధితులకు షాకింగ్ శిక్షణ అందించడానికి కార్డియాక్ ఏఈడి యంత్రం, ఆక్సిజన్, స్ట్రక్చర్, యాక్సిడెంట్ అయ్యి కాళ్లు చేతులు విరిగిన వారికి లేవలేని వారికి స్పైన్ స్ట్రెచర్, ప్రమాదంలో వెన్నుపూస విరిగి కదలలేని వారికి స్పైన్ బోర్డ్ తదితర వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రి చేర్చే వరకు పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు ఈఎంటిలు ప్రాథమిక చికిత్స అందిస్తారని తెలిపారు. ఆపదలో అండగా బీబీనగర్ 108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నదని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పెడికాన్ 2026 లో ప్రతిభ కనబరిచిన ఎయిమ్స్ విద్యార్థులు



బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త:

కోల్ కతా లో జరుగుతున్న పిడికాన్ 2026 వార్షిక సమావేశంలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ నిర్వహించిన పీడియాట్రిక్స్ క్విజ్ విభాగంలో బీబీనగర్ ఎయిమ్స్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. డాక్టర్ జషీర్ అహ్మద్, డాక్టర్ లుబానా తస్నీమ్ నేషనల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ పీడియా ట్రిక్స్ క్విజ్ లో గెలుపొందగా ఓంకార్ పట్నాయక్, ఆదిల్ సిన్హా అండర్ గ్రాడ్యుయేట్ క్విజ్ భాగంలో రన్నర్ లుగా నిలిచారు. ఈ జట్లు దేశవ్యాప్తంగా ఉన్న మరో నాలుగు జట్లతో పోటీ పడ్డారు. పెడికాన్ భారతదేశంలో అతిపెద్ద పీడియాట్రిక్స్ సమావేశం 63వ ఎడిషన్ తల్లిపాలను సమర్థించడం తోపాటు శిశు ఆరోగ్యంతో సహా కీలకమైన ప్రజా ఆరోగ్య ప్రాధాన్యలతపై దృష్టి సారిస్తుందని నిర్వాహకులకు తెలిపారు. దేశవ్యాప్తంగా వేలాదిమంది శిశు వైద్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త

:మండలంలోని మహాదేవపురం గ్రామంలోనీ అక్కన్న మాదన్న ఆలయాల్లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తీపిరిశెట్టి సత్యనారాయణ గుప్తా, ప్రధాన కార్యదర్శి గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా, ప్రొద్దుటూరు రాఘవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు, మాశెట్టి కృష్ణమూర్తి గుప్తా, బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి ్మ శ్రీనివాస్ గుప్త, మాశెట్టి హరిబాబు, జగిని మధుసూదన్ గుప్తా, దాచేపల్లి సోమయ్య, రాగి జగదీష్, పసుపునూరి రమేష్, కాచారం బిక్షపతి, బొడ్ల శ్రీనివాస్ ు పాల్గొన్నారు.

## బస్సు సేవల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం), జనవరి 20:మోత్కూరు

నుంచి పనకబండ, పుల్లాయిగూడెం, కూరెళ్ల గ్రామాల మీదుగా హైదరాబాద్‌కు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలని ఆయా గ్రామాల సర్పంచులు సమిష్టిగా డిమాండ్ చేశారు. ఈ మేరకు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.గత కొన్ని నెలలుగా ఈ రూట్‌లో బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన విద్యార్థులు ప్రైవేటు వాహనాలపై అధిక ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందని, అత్యవసర సమయాల్లో సరైన రవాణా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని వారు వివరించారు.మోత్కూరు–పనకబండ–పుల్లాయిగూడెం–కూరెళ్ల మార్గం గ్రామీణ ప్రాంతాలకు కీలకమైన అనుసంధాన మార్గమని, ఇక్కడి ప్రజల జీవనాధారానికి బస్సు సేవలు అత్యవసరమని సర్పంచులు స్పష్టం చేశారు. ఈ మార్గంలో నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని, బస్సు లేకపోవడంతో వ్యాపార, వైద్య, విద్య అవసరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు తెలిపారు.వినతిపత్రం స్వీకరించిన డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి స్పందిస్తూ, సమ్మక్క–సారక్క జాతర అనంతరం ఈ మార్గంలో బస్సు సర్వీసులు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచులు వెల్లడించారు. ఈ విషయంలో డిపో మేనేజర్‌తో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పనకబండ సర్పంచ్ రేణుక, పుల్లాయిగూడెం సర్పంచ్ రామలింగయ్య, కూరెళ్ల సర్పంచ్ ముత్తమ్మ, తుక్కపురం సర్పంచ్ శ్రావణి, మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య, రమేష్, నాయకులు మత్స్యగిరి, బిక్షం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## డ్రైనేజీ సమస్యకు తాత్కాలిక ఉపశమనం



ఆత్మకూరు( ఎం ) జనవరి 20 : ప్రభాతవార్త:

కాలనీలోని 10, 11వ వార్డుల ప్రధాన డ్రైనేజీల్లో మట్టి పేరుకుపోవడంతో గత కొంతకాలంగా తీవ్రమైన పారిశుధ్య సమస్య తలెత్తింది. మురుగు నీరు సరిగా ప్రవహించక రోడ్లపై నిల్వ ఉండటం వల్ల దుర్గంధం, దోమల బెడద పెరిగి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను 11వ వార్డు సభ్యురాలు రంగ సంధ్యారాణి శ్రీను గౌడ్ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బందిని రంగంలోకి దింపి, స్వయంగా పర్యవేక్షి స్తూ డ్రైనేజీ శుభ్రపరిచే పనులు చేపట్టించారు. పేరుకుపోయిన మట్టిని తొలగించి, నీటి ప్రవాహానికి తాత్కాలిక మార్గం కల్పించారు.అయితే ఇది కేవలం తాత్కాలిక పరిష్కారమేనని, శాశ్వత డ్రైనేజీ నిర్మాణం అవసరమని స్థానికులు కోరుతున్నారు. మురుగు కాలువల విస్తరణ, పునర్నిర్మాణం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు ఎలగందుల సైదులు, బూడిద శేఖర్, రంగ శ్రీను, తవిటి రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నర్సరీలను మధ్యాహ్న భోజనమును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



ఆత్మకూర్ ఎం జనవరి 20 ప్రభాత వార్త,

మండలంలో కొరటికల్, పల్లె పహాడ్, ఆత్మకూర్ ఎం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను పెంచుతున్న మొక్కలని, పాఠశాలలో మధ్యాహ్న హామీ పథకం వంటలని ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు నాణ్యమైన అన్నము, రుచికరమైన భోజనం అందించాలని ఎంఈఓ కు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహదేవరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## మరణించిన రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

వలిగొండ జనవరి 20 ప్రభాత వార్త :

మండలంలోని వెంకటాపురం గ్రామ రేషన్ డీలర్ జూలకంటి శ్రీధర్ భార్య జూలకంటి సరస్వతి మరణించిన సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరపున రూ 50000/ ల ఆర్థిక సహాయం మంగళవారం తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సమక్షంలో జిల్లా డి ఎస్ ఓ రోజా రాణి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తశీల్దార్ దశరథ , డి టి సి ఎస్ బాల మణి, జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అలగల రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వీ వెంకటేశం గౌడ్,తోట సువర్ణ నర్సిరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సునీత శ్రీనివాస్ , మోత్కూరు ఐ ఎం జి పాయింట్ అధ్యక్షులు సైదులు , గుండాల మండల అధ్యక్షులు హరికిషన్ వలిగొండ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం స్వామి, కార్యదర్శి ఎం డి ఫరిదా జహంగీర్, డీలర్లు కృష్ణారెడ్డి , స్వామి, అండాలు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్.**

**మిర్యాలగూడ. జనవరి 20 ప్రభాతార్త:.**

అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే దిశలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ రాయితీపథకాన్ని ప్రవేశపెట్టిందని, దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన రాయితీ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికపరంగా కేటాయించిన రాయితీ యాంత్రీకరణ పరికరాలను ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, వాటిని వినియోగించుకొని సమయం డబ్బు ఆదాతో పాటు వ్యవసాయ దిగుడులు, భూ సంరక్షణకు చేపట్టవచ్చున్నారు. ఐదు బ్యాలర్లు, 8 కల్టివేటర్స్, 4 రోటోవేటర్స్, 24 స్ప్రేయర్లను అర్హులైన రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు



ధీరావత్ సైదానాయక్, వ్యవసాయ అధికారులు కిషోర్ నాయక్, సరిత, శివరాం, వ్యవసాయ విస్తరణ అధికారులు అజ్మీర సైదులు నాయక్, షఫీ, రమేష్, ఆఫ్రీన్, శిరీష, ప్రియాంక, పార్వతి, సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, బెజ్జం సాయి, ఇంజం నర్సి రెడ్డి, నాయకులు ముదిరెడ్డి నర్సి రెడ్డి, రవితేజ, సూర్య నాయక్ తదితరులున్నారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి.



**మిర్యాలగూడ. జనవరి 20, ప్రభాత వార్త:.**

రైతుల యాసంగి వ్యవసాయ సీజన్ కు అవసరమైన యూరియా సరఫరా కొరకు ప్రభుత్వం అంతర్జాల బుకింగ్ యూరియా యాప్ లో రద్దు చేయాలని అఖిల భారత కిసాన్ సమాఖ్య( ఏఐకేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు యూరియా యాప్ ను నిరసిస్తూ ధర్నా నిర్వహించి ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను డివిజన్ యూనిట్ గా పంపిణీ చేయాలని, రైతులకు క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారులు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే నూతన వ్యవసాయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, వరికి క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించాలని, గత ఏడాది అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పదివేల రూపాయల పంట నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్షులు ధీరావత్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు పోతుగంటి కాశీ తదితరులున్నారు.

## సంఘ పటిష్టతకు కృషి చేస్తాం

**మిర్యాలగూడ, జనవరి 20. ప్రభాతవార్త**

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై పోరాడుతూనే సంస్థాగతంగా సంఘపటిష్టతకు కృషి చేస్తానని ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి పి.రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) చేతుల మీదుగా సంఘం కాలమానిని, దినచర్య డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అనుబంధ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి327 ఉద్యోగుల సంక్షేమం కొరకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సంఘపటిష్టతకు రాజేశ్వరరావు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.



ఉచిత విద్యుత్ పై గృహ లక్ష్మీ ్మ లబ్ధిదారులతోపాటు వ్యవసాయదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,గాయ ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, కోటేశ్వరరావు, సత్తార్,రవి, రమణారెడ్డి, శ్రీహరి, ఎల్లయ్య చారి, రహమాన్, పరంధాములు, శివ తదితరులున్నారు

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి



**మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త**

హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడంతో తన ప్రాణాలకు రక్షణ ఉంటుందని మిర్యాలగూడ గ్రామీణ 2 ఎస్సై సైదులు అన్నారు. మంగళవారం గ్రామీణ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ద్విచక్ర వాహనదారులకు నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు నాయక్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, సర్పంచ్ అందుగుల వెంకటయ్య, మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు, రైటర్ సైదా నాయక్, శీను నాయక్, కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, అరుణ, సిబ్బంది రమణ, నాయకులు కొండ జోష్ గౌడ్, గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పడమటి గుంటి తరపున సర్పంచు ధనలక్ష్మి వార్డ్ మెంబర్ కు సన్మానం.

**ఆత్మకూరు ఎం జనవరి 20 ప్రభాత వార్త.**



ఆత్మకూర్యం మండల కేంద్రంలో గౌడ సంఘం పడమటి గుంటి తరపున సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో గెలిచిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్, ఏడవ వార్డు మెంబరు బూడిద శేఖర్ గౌడ్ లను గుంటి మెంబర్లు ఘనంగా సన్మానించారు నామీద నమ్మకం తోటి ఓటేసి గెలిపించినందుకు రుణపడి ఉండి అభివృద్ధి దిశగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ సొసైటీ అధ్యక్షుడు . పంజాల నరసయ్య గౌడ్, మాజీ అధ్యక్షుడు పొన్నగాని జహంగీర్ గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి చైర్మన్ గుండె గాని ఐలయ్య గౌడ్, గౌడ సంఘం డైరెక్టర్లు బొడిగె వెంకన్న గౌడ్, బూడిద రాజు గౌడ్, పెద్ద గౌడు మల్లం మణిదీప్ గౌడ్, సభ్యులు మల్లం నవీన్ గౌడ్, బూడిద మల్లయ్య గౌడ్, జి కిరణ్, లోడు రాజు, బొడిగె కాశయ్య, లోడి అయిలయ్య తదితరులు సన్మానంలో పాల్గొన్నారు

## మిర్యాలగూడ



వార్త

## చిన్నారులకు అక్షరాభ్యాసం సీడీపీఓ చంద్రకళ.

**మాడుగులపల్లి, జనవరి 20ప్రభాత వార్త**



మండలంలోని, కొయ్యలపాడు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నాడు రూరల్ సీడీపీఓ చంద్రకళ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ,భాలింతలు, గర్భిణీ లు, పౌష్టిక ఆహారం తీసుకోవాలని,ఆరోగ్య పరిస్థితి పై అవగాహనా కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పందిరి మారయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జానకి రెడ్డి. అంగన్వాడీ టీచర్ నిమ్మ పార్వతమ్మ, ఆయా జ్యోతి గ్రామస్తులు, మహిళలు తదితరులున్నారు.

## క్రీడలతో ఉత్సాహం

**జిల్లా అధ్యక్షులు మురళి**

**మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త**



క్రీడలతో శారీరక మానసిక ఉత్సాహం అలవడుతుందనిటీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, కార్యదర్శి శేఖర్ రెడ్డి, ఐ బి డి ఈ ఎం. గోపీనాథ్, జి. కరుణాకర్ లు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గంగపుత్ర సైదులు, వి. మసూదనాచారి, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు డి. నారాయణస్వామి ఎండి. నుశ్రత్ అలీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల క్రీడల పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాత పశు వైద్యాధికారి డాక్టర్ కేశవ్ అజ్మీరా , అధ్యక్షులు ఎండి అజీముద్దీన్, కార్యదర్శి జానీపాష, కృష్ణ నాయక్,హెచ్ డబ్ల్యు ఓ ఫోరం అధ్యక్షులు రణదేవ్ కార్యదర్శి సత్యనారాయణ, సైదులునాయక్, సోమ్లా నాయక్ , అబ్దుల్లా, రషీద్ బాలకృష్ణ, నవీన్, రాంకోటీ, వేణు, నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డు బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా భూక్యా రాంబాబు

**మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త**



పట్టణం లోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ బీ ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మంగళవారం తన వ్యక్తి గత సహాయకుడు భూక్యా రాంబాబునాయక్ ని ఎంపిక చేశారు. ఈ మేరకు సాధినేని స్రవంతి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్ధ మాట్లాడుతూరానున్న ఎన్నికల్లో 6వ వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి రాంబాబుని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో బీ ఆర్ ఎస్ వార్డు అధ్యక్షులు సుంకోజు మురళీచారి, శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫయాజ్, మెరుగు రాజు యాదవ్, వెంకటేశ్వర్లు,యాదగిరి రాజు, రామాచారి, వర్కాల సురేష్, సుధాకర్,నాగేశ్వర రావు, వెంకన్న, కావలి వెంకన్న, ఇస్లావత్ రమేష్ నాయక్,ఇక్బాల్,మోహన్ రెడ్డి,రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నీటి హక్కుల విషయంలో రాజీ పడం

కృష్ణ, గోదావరి నీటి హక్కులలో ఒక్క చుక్క వదులుకోం

మంత్రిగా ఒక్కరోజు, ఒక్క గంట కూడా సెలవు తీసుకోలేదు

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రానికి కృష్ణ ,గోదావరి జలాల హక్కుల విషయంలో ఒక్క చుక్క నీరు కూడా వదులుకోమని రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నీటి పంపకంలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందని ఆరోపించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చరిత్రలో పండని విధంగా రికార్డు స్థాయిలో పంట పండిందని48 గంటలలో ఎం ఎస్ పి ఇచ్చి బోనస్ అందజేశామని అడిగిన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశామని పేర్కొన్నారు, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తూ మరొకవైపు కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు, రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలు గర్వపడే విధంగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు, పదవి చేపట్టిన నుండి నేటి వరకు ఒక్కరోజు ఒక గంట కూడా సెలవు తీసుకోలేదని అన్నారు, నిరంతరం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానని, నీటిపారుదల పౌరసరఫరాల శాఖలో చరిత్ర సృష్టించే విధంగా అభివృద్ధి చేశామని పేర్కొన్నారు, నేరేడుచర్ల, పాలకీడు మండలాలను ఊహించని విధంగా అభివృద్ధి చేశామని తెలిపారు, మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో జాన్ పాడ్ ఎత్తిపోతల పథకానికి 5,000 ఎకరాల నుండి పదివేల ఎకరాల సాగుకు అంచనాలు పెంచామని, జాన్పాడు మేజర్, ముక్త్యాల్వ కాలువ, ఆర్ నైన్ లిఫ్ట్ లైనింగ్ పనులకు అంచనాను పెంచామని తెలిపారు, విద్యా వైద్య రహదారులు సంక్షేమాన్ని వేగవంతంగా అభివృద్ధి చేశామని వెల్లడించారు, ఫిబ్రవరి రెండవ వారంలో మున్సిపల్ ఎన్నికలు ఉండవచ్చన్నారు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులలో గెలుపొందాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, పట్టణ మండలానికి చెందిన 15 మంది పర్యవేక్షకులను నియమించి ప్రతి వార్డు గెలిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, ఆయా మున్సిపాలిటీలు వార్డుల కు అనుగుణంగా ఇతర పార్టీలతో పొత్తులు కుదుర్చుకునే అవకాశం ఉందన్నారు, సమన్వయంతో అందుబాటులో గెలుపొందాలని, మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం రాని వారికి ఇతర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు, ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ఎం ఎల్ సి శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ ఎంపీపీలు భూక్య గోపాల్, పైడిమర్రి రంగనాథ్, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ కౌన్సిలర్లు నూకల సుగుణమ్మ, రణ పంగ నాగయ్య, సయ్యద్ బాషా, జితేందర్ రెడ్డి, బానోతు లలిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, చలసాని రాజీవ్, చలసాని శ్రీనివాసరావు, కొణతం ఆదిరెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి, వల్లంశట్ల రమేష్ బాబు, చింతమల సైదులు, చిత్తనూరి సత్యనారాయణ, మచ్చ శీను, నక్క రమాదేవి, కొణతం సీతారామరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కట్ట రామారావు, పారేపల్లి సత్యనారాయణ, గుంటూరు శీను, కుంకు శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## అంగన్వాడీ కేంద్రంలో జన్మదిన వేడుకలు

**పాలకవీడు జనవరి 20, ప్రభాతవార్త** పాలకవీడు మండలంలోని బొత్తలపాలెం అంగన్వాడి కేంద్రం,2 లో మండే సోమయ్య శ్రావణి కుమారుడు లియాన్స్ రెండు సంవత్సరాలు, రెండవ జన్మదిన వేడుకలు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం గ్రామ సర్పంచ్ అందే సుధారాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోష కరమని హర్షినియమని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు ఉపయోగించు కోవాలని ఐదు సంవత్సరముల లోపుపిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె సూచించారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం అందుతుందని గుడ్లు పాలు మరియు పౌష్టికాహారం ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు గర్భిణులు బాలింతలు చిన్నారులు చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చపాటి సైదిరెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి బాబు అంగన్వాడి టీచర్ ఎస్ ప్రేమలత ఆశా వర్కర్లు పిన్నెల్లి జ్యోతి నాగ సుకన్య నాయకులు పిన్నెల్లి ఉపేందర్ ప్రైమరీ స్కూల్ టీచర్ పుల్లయ్య,అనంత ప్రకాష్, వార్డు మెంబర్లు రామినేని నరేష్ అందె కనకయ్య వల్లపు దాసు వీరబాబు అందెరాధ, పొదిల అనూష మెండే శ్రావణి గుడిపాటి మట్టమ్మ ధూపాటి భార్గవి ధూపాటి శిరీష మరియు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి పంచామృతభిషేకం

హుజూర్ నగర్ రూరల్, జనవరి 20,ప్రభాతవార్త.



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణు గోపాలస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం ,ఆకు పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు .ఉదయం స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరము ,పానకం, వడపప్పు ,పండ్లు, నారీ కేలము, పులిహోర ,వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండలంకరణ సాహిత పూజా కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, కోల కృష్ణ ప్రసాద్,వేముల నరసింహారావు,యరగాని పూర్ణ, గువ్వల నరేష్, అనసూర్యమ్మ, సక్కుబాయమ్మ,కన్నమ్మ, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి సంక్షేమ పథకాలు

అభివృద్ధి చేశాం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తాం.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త** ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికె రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం అయన నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్థానిక 404 స్వయం సహాయక మహిళా సంఘాలకు 52, 07,399 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఇందిరా మహిళా శక్తి పథకం కింద 5498 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజా జీవితంలో తపస్సులా ముందుకెళ్తున్నానని పేదల జీవితాలు బాగు పడేలా చేయడమే లక్ష్మన్నారు ,మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల, కోదాడ మీదుగా ఖమ్మం జాతీయ రహదారి వరకు రహదారిని వేయించింది తానేనని ఈ సందర్భంగాగుర్తు చేశారు, ఉన్నత విద్యను అభ్యసించేందుకు హుజూర్నగర్ లో 7.50 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాలను, 4.50 కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని,హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 2.5 కోట్లతో సిటీ స్కాన్, డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తే 40 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకొని 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం పేద ప్రజలకు దొడ్డు బియ్యాన్ని ఇచ్చేదని అలాంటిది మేము అధికారంలోకి వచ్చాక సన్న బియ్యం ఇస్తున్నామని అంతేకాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల పెద్ద భరోసా అని అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వమే చెల్లించి వారికి పెద్ద ఎత్తున తోడ్పాటు అందిస్తున్నదన్నారు.ఈ సమావేశంలోఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ కే నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయ లక్ష్మి, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, తహసిల్దార్ సురగి సైదులు, డీఎంసీ డి రమేష్, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, పాలకీడు మాజీ జెడ్ పి టి సి మాలోతు మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు జనవరి 20 ప్రభాతవార్త:** స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయములో, శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సందర్భముగా హను మాన్చాలిసా పారాయణ ములు,



తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేష ఆధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోవాసవిక్లబ్ ,వనితక్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని స్థానికశివాలయంలో నిర్వహించారు, ఈ సందర్భంగా అమ్మవారి కి ప్రత్యేకపూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి. వనిత క్లబ్ అధ్యక్షురాలు చారగుండ్ల మల్లేశ్వరి,వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారి చారు గుండ్ల వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ కార్యదర్శి రేపాల ఊర్మిళ, కోశాధికారి జిగిని శ్రీ వాణి,రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు,కొత్త లక్ష్మణ్,ఉట్కూరు నటరాజు,ఐతా కృష్ణసుమంత్, పోతుగంటి సత్యనారాయణ, జూలూరు అశోక్. తాలూరు శ్రీనివాస్. పాల్వాయి గోపాలకృష్ణ. తడకమళ్ళ పరమేశం,గజవెల్లి వెంకటేశ్వర్లు, నోముల రామారావు మిట్టపల్లి దయాకర్ ,ఈగ శ్రీను ,చందా కిషన్. మాశెట్టి మోహన్ ,కొక్కండ్ల వెంకటేశ్వర్లు, రాచకొండ సురేషు ,చెక్కా లక్ష్మణ్ ,చొక్కా నాగేశ్వరరావు, చెరుకు కవిత, కందిబండ శోభ ,రావి క్రింది అనంతలక్ష్మి,రాచకొండ శోభ, రాచకొండ ప్రత్యూష,రాచకొండ సరిత ,కొక్కండ్ల సుజాత, చందా మాధవి, నోముల మాధవి పాల్గొన్నారు



# పవర్లూమ్ త్రిఫ్ట్ పథకం కొనసాగించాలి... మంత్రి కోమటిరెడ్డికి వినప్పం

రాజాపేట, జనవరి 20 ప్రభాతవార్త

పవర్ లూమ్ త్రిప్టు పథకం మే 2025 ముగిసిందని త్రిఫ్ట్ పథకం ముగిసి 8 నెలలు అవుతున్న ఇంకా ప్రారంభం కాలేదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి మండలంలోని రఘునాథపురం పవర్లూమ్ కార్మికులు మంగళవారం కోరారు. వినతి పత్రం అందజేసి తమ ఆవేదన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో వివరించారు. వెంటనే మంత్రి స్పందించి త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా జౌళిషాఖ మంత్రితో త్రిఫ్ట్ పథకం గురించి మాట్లాడి వెంటనే తిరిగి త్రిఫ్ట్ పథకం



ప్రారంభించుటకు కృషీ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు 8 డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వం16 జమ చేయుచున్నది.(ఉదా: 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది) అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని మంత్రి గారికి కోరనైనది. ఈ సందర్భంగా చేనేత రుణమాఫీ గురించి గతంలో 33 కోట్లు ఇటీవల 16 కోట్ల 20 లక్షలు నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, చేనేత జౌళి శాఖ మంత్రికి, ఇందుకు ప్రయత్నం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ నేత మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బల్ల మహేష్ నేత కటకం గణేష్ నేత గోలి కిరణ్ మరియు పద్మశాలి ముఖ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు పునర్నిర్మానాన్ని తక్షణమే చేపట్టాలి..

ఆలేరు, జనవరి 20 ప్రభాతవార్త :



ఆలేరు మండలం గుండ్ల గూడెం రైల్వే గేట్ నుండి పెంబర్తి రైల్వే గేట్ వరకు గల రోడ్డు పునర్నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం నిరసన దీక్ష మూడవ రోజుకు చేరుకుంది నిరసనలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఊరి కోసం ఉరి అనే నిదానంతో వురితాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోడ్డు దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభించక పోతే నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ కాంగ్రెస్ నాయకులు కవ్వార్ నాయక్, తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆర్ బి రోడ్డు విస్తరణపై నోటీసు..

ఆలేరు, జనవరి 20,ప్రభాతవార్త:



ఆర్ బి శాఖ ఆధ్వర్యంలో ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పెద్ద వాగు నుండి జైన మందిర్ అప్రోచ్ రోడ్ వరకు మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రూ. 15.00 కోట్ల వ్యయంతో ఈ రోడ్డును 66 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేయుటకు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు మధ్య రేఖ నుండి ఇరువైపులా 33 ఫీట్లు చొప్పున స్థలం అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ఈ మేరకు, మెయిన్ రోడ్డుకు ఇరువైపుల 33 ఫీట్ల పరిధిలో ఉన్న గృహములు, ప్రహరీ గోడలు, షాపు మడిగెలు , ఇతర స్థిర నిర్మాణాల యజమానులు ఈ నోటీసు అందిన తేదీ నుండి ఏడు (07) రోజుల్లో స్వచ్ఛందంగా తమ నిర్మాణాలను తొలగించుకోవాలని ఆర్ బి అధికారులు సూచించారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు తొలగించని యెడల, ఆర్ బి శాఖ , సంబంధిత గ్రామపంచాయతీ ద్వారా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడతాయని హెచ్చరించారు. ప్రజలు సహకరించి రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులు కోరారు.

## బొడ్డు భాస్కర్ ఆర్థిక సాయం అందజేత

రాజాపేట జనవరి 20 ప్రభాతవా

ర్తాజపేట మండలం కుర్రారం గ్రామంలో గుర్రాల యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి మంగళవారం కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, రేకులపల్లి మల్లారెడ్డి, రాగుల బాలయ్య, బాల్ద చంద్రయ్య, కత్తుల అంజిరెడ్డి, రేకులపల్లి రామ్ రెడ్డి, గంపల ఆంజనేయులు, వల్లూరి రామ్ నర్సయ్య, వల్లూరి సంజీవ, చిట్యాల బిక్షపతి, జంగిటి ప్రభాకర్, రాపోలు మల్లారెడ్డి, గుర్రాల పరశరములు, సోలిపురం గోపాల్, ఎర్రగుంట కిషన్, ఎర్రగుంట బాల మల్లయ్య, గొల్లపల్లి సత్తయ్య, నీల వీరయ్య, శ్రీరాముల నర్సయ్య, గంధమల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక




రాజాపేట జనవరి 20 ప్రభాతవార్త

రాజాపేట మండలం దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభ చాటారు. మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పిడి మధు లు వివరాలు చెప్పారు. పాఠశాలకు చెందిన కిషోర్ (9వ తరగతి), ప్రణీత (9వ తరగతి), సంజయ్ (10వ తరగతి) విద్యార్థులు నవంబర్ 27వ తేదీన సూర్యాపేట జిల్లా చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్లలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వారి ప్రతిభను గుర్తించిన సెలక్షన్ కమిటీ, వారిని 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడలు - అండర్ 17 బాల బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక చేసింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లాలో నిర్వహించబడనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున అండర్-17 విభాగంలో ఈ విద్యార్థులు పాల్గొననున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి చేరుకునేలా మరింతగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎంఈఓ

రాజాపేట, జనవరి 20 ప్రభాతవార

ఔప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా మంగళవారం రాజాపేట ఎం.ఈ.ఓ చంద రమేష్ స్థానిక గురుకుల పాఠశాలలో ఆలేరు అసెంబ్లీ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను రాష్ట్ర,దేశ,అంతర్జాతీయ స్థాయి



తీసుకెళ్లడం లక్ష్యంగా ప్రధానమంత్రి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని క్రీడాకారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి స్థాయికి వెళ్లాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధాకర్, స్థానిక సర్పంచ్ కోయ మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మేకల రమేష్, దాచేపల్లి రాజు, గాండ్ల నర్సింగ రావు, కుమ్మరి లక్ష్మణ్, పుట్ట వీరయ్య, బూర్గు శేఖర్ రెడ్డి, సాధనబోయిన శంకర్, దాచేపల్లి శ్రీనివాస్, మార్క శివ, ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, పోచంగల్ల బాబురావు క్రీడాకారులు పాల్గొన్నారు




## జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, జనవరి 20 ప్రభాతవార్త



తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మండలంలోని ములకలపల్లి, సంగ్యతండా, రాంపూర్ తండా, బాబుల నాయక్ తండ, పెద్దతండ, రుస్తాపురం ,ధర్మారం ,రామోజీ నాయక్ తండ, గొల్లగూడెం, పల్లె పహాడ్ ,మోతీరామ్ తండా గ్రామాల్లో టీఆర్పి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు .అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొంగల కిష్టయ్య ,మోత్కుపల్లి రఘు, పాల్గొన్నారు

## రఘునాథపురం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మ కార్యక్రమం

రాజాపేట, జనవరి 20, ప్రభాతవా

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి పట్టణ ఆర్యవైశ్య సంఘ భవనంలో మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహర్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీ వాసవి అమ్మవారి చిత్రపటం వద్ద దీపాలు వెలిగించి మంగళహారతులతో అమ్మవారిని కొలిచారు. స్తోత్ర నామాలతో రఘునాథపురం ఆర్యవైశ్య మహిళలు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## సట్టు తిరుమలేష్ దంపతుల కు పలువురి పరామర్శ

రాజాపేట, జనవరి 20 ప్రభాతవా

రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రజని దంపతులను మంగళవారం పలువురు పరామర్శించారు. ఇటీవల స్టవ్ లీకేజీ తో మంటలు అంటుకొని తిరుమలేష్ రజని దంపతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, మాజీ పట్టణ అధ్యక్షురాలు కవిత గొట్టిపాముల భాగ్యలక్ష్మి, పెంట రజిత, మహిళా సంఘ నాయకురాలు ఎర్ర గోకుల అంజలి, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, చల్లూరు కు చెందిన నంగునూరు వెంకటేష్ గౌడ్, రాజపేట మండల ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు తదితరులు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### చిన్న మేడారం జాతరకు మాజీ ఎమ్మెల్యే సునీతకు ఆహ్వానం

రాజాపేట జనవరి 20 ప్రభాతవా



రాజాపేట మండలంలో జరిగే చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు హాజరుకావాలని కోరుతూ నిర్వాహకులు, ఎ ల ు వ ు ం ు ప్రజాప్రతినిధులు నాయకులు మాజీ ఎమ్మెల్యే కొంగిడి సునీతకు ఆహ్వాన పత్రికను అందజేశారు. మంగళవారం చిన్న మేడారం జాతర పత్రికను అందజేసి హాజరుకావాలని కోరారు. ఈనెల 27వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జాతర కొనసాగుతుందని ఆర్గనైజింగ్ సభ్యులు చింతల సంపత్ వివరించారు. ఆహ్వాన పత్రికను అందించిన వారిలో రఘునాథపురం గ్రామ సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, బూరుగుపల్లి సర్పంచ్ చింతల సంపత్, బేగంపేట సర్పంచి మంత్రాల అనూష సుమన్, మల్ల గూడెం సర్పంచ్ జెన్న బాలరాజు రెడ్డి, కటకం వెంకటేష్ రాజు తదితరులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కేజీబీవీ ఆఫీసర్ కల్పన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




**సూర్యాపేట టౌన్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఇటీవల అర్వపల్లి మండల కేంద్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన తుంగతుర్తి స్పెషల్ ఆఫీసర్ మామిడాల కల్పన కుటుంబానికి 10 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్లో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రాములు తో కలిసి మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా అతి తక్కువ వేతనాలతో కేజీబీవీ పాఠశాలల్లోని బాలికలకు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన చేస్తున్నారని తెలియజేశారు. వారికి ఎలాంటి సెలవులు గాని, ఆర్థిక భద్రత లేదని తెలిపారు .ఇప్పటికైనా ప్రభుత్వం కేజీబీవీలలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ మినిమం బేసిక్ పే అమలు చేయాలని మరియు ఎవరైనా సిబ్బంది మరణించినట్లయితే 10 లక్షల ఎక్స్రేషియా తమ కుటుంబానికి చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కే అరుణ భారతి, జి వెంకటయ్య జిల్లా వెలుగు రమేష్ బి ఆడం సిహెచ్ రమేష్ డి లాలు డి శ్రీనివాస చారి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ డి నారాయణమ్మ ఆసియా జబీన్ సరస్వతి నాగరాణి మాధవి ప్రసన్న శైలజ తేజశ్రీ హరిత నాగలక్ష్మి ్ర కేజీబీవీ ఉపాధ్యాయులు టి ఎస్ యుటిఎఫ్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## పోరు దీక్షలో పాల్గొన్న అభ్యుదయ చిరంజీవి



**సూర్యాపేట టౌన్, జనవరి 20, ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగిన పోరు దీక్షలో సూర్యాపేట జిల్లాకు చెందిన కవి గాయకులు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అభ్యుదయ చిరంజీవి దీక్షలో కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధన లక్ష ్యంగా నిజమైన ఉద్యమ కళాకారులకు కొలువులు వచ్చేంతవరకు ఈ ఉద్యమాలు ఆగబోవని తెలిపారు. కళాకారులు చేస్తున్న దీక్షకు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘం ముఖ్య నేత ఆర్ కృష్ణయ్య విమలక్క దరువు అంజన్న ఏపూరి సోమన్న దరువు ఎల్లన్న తాడోజు వాణి శ్రీకాంత్ మురళి మధు పాల్గొని మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు కచ్చితంగా ఉద్యోగాలు ఇవ్వాలని లేనియెడల కళాకారులకు మద్దతుగా ఉద్యమించడానికి వెనుకడుగు వేసేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనువోజు వెంకటేశం నకిరేకంటి కిరణ్ కుమార్ ప్రవీణ్ యాదగిరి సలీం కుమార్ హైమద్ కవిత శారద పుష్పలత నర్మద 33 జిల్లాల నుండి 1000 మంది కళాకారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ సిబ్బంది



**.సూర్యాపేట టౌన్, జనవరి 20, ప్రభాతవార్త:**
ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన ..వి సునీత, మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆమె కార్యాలయంలో ఆర్టీసీ సూపర్వైజర్ల సమక్షంలో సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి ్ర ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది ముందు వరుసలో ఉన్నా రాని వివరించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు. సురక్షి తమైన ప్రయాణానికి ఆర్టిసి బస్సులు భరోసా కల్పించేలా సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. అంకితభావంతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ బి. సైదులు, సూపర్వైజర్లు జి. రమశ్రీ , కే ధనమ్మ, బి రామయ్య, మాచర్ల భాస్కర్, ఆర్టీసీ సిబ్బంది ప్రతినిధులు సుంకరి శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, ఎండి అబ్దుల్ ఘని,పాదూరి రమేష్,విజయ ఆనంద్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 24న చలో కోదాడ కు వేలాదిగా తరలిరండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్



**మునగాల, జనవరి 20, ప్రభాతవార్త**
:కోదాడ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్ని శాఖల అధికారులను పోలీసులను ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉసిగొలిపి పార్టీ నాయకత్వంపై అక్రమంగా కేసులు నమోదు చేసి, బెదిరిస్తూ పోలీస్ లాంటి రాజ్యాన్ని, అధికార కాంగ్రెస్ పార్టీ ల టీ రాజ్యాన్ని అమలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ జనవరి 24న నిర్వహించే చలో కోదాడ కార్యక్రమానికి మునగాల మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు ప్రశ్నించిన పార్టీ నాయకులపైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల్ని కార్యకర్తలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కోదాడ పట్టణంలోని దళిత యువకుడు కర్ల రాజేష్ పై అక్రమంగా కేసులు నమోదుచేసి కోదాడ రూరల్ సిఐ చిలుకూరు ఎస్సై పథకం ప్రకారం కావాలనే రాజేష్ ని చిత్రహింసలకు గురిచేసి అనారోగ్యం పాలై మరణించడానికి కారణమయ్యారని నియోజకవర్గం లో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతూ అధికార పార్టీ నాయకుల దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో తమ పార్టీ నాయకత్వంపై నియోజక వర్గ వ్యాప్తంగా జరిగిన దాడులు దౌర్జన్యాల ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు, మునగాల మండ లంలో నారాయణ గూడెం దళితుల పై తిమ్మారెడ్డి గూ డెం, మాధవ రం గ్రామాలలో జరిగిన దాడుల పరంపర నేటికీ కొనసాగుతుందని చెప్పారు.ఈ దాడులను ఖండిస్తూ చలో కోదాడ కార్యక్రమానికి తమ పార్టీ పిలుపునిచ్చిందని పార్టీ నాయకులు కార్యకర్తలు చలో కోదాడ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి అధికార కాంగ్రెస్ పార్టీ ఆగడాలను నియోజకవర్గంలోని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు, వి రాజకీయ పార్టీలు నాయకులు, ప్రజాస్వామ్య వాదులు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.




## వెలిశాలలో ఉచిత వైద్య శిబిరం



**. తిరుమలగిరి జనవరి 20 ప్రభాతవార్త.**
తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ ఆవరణలో నార్కెట్ పెల్లి కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్‌కు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కామినేని హాస్పిటల్ వైద్యులకు, సిబ్బందికి మరియు గ్రామ పంచాయతీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో డాక్టర్లు గ్రామ కార్యదర్శి బీమ్లా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది పేదలకు వరం

**నూతనకల్.. జనవరి 20 ప్రభాతవార్త.**



.సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో 16 మంది లబ్ధిదారులకుగాను 5,51,000 రూపాయల చెక్కులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బక్క హేమ్లా తండా సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన వెంకన్న,బొల్క మల్లయ్య,వీరబోయిన ఎర్రయ్య, గుగులోతు వీరన్న,సానబోయిన శంకర్,వేల్పుల నాగయ్య,బొల్క గురప్ప తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల స్నేహానికి నిలువెత్తు నిదర్శనం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 20 (ప్రభాత వార్త):**
విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో 10వ



తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుడు బైరిక శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచారు. బైరిక శ్రీనివాస్ తండ్రి బైరిక తిరుపతయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం పూర్వ విద్యార్థులు కుటుంబాన్ని పరామర్శించి తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమ క్లాస్మేట్ బ్యాచ్ తరఫున రూ.13,500 నగదు ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దావుల మల్లికార్జున్, బింగి వెంకన్న, వూర సంపత్ కుమార్, అమ్ముల గోవర్ధన్, గొడిశాల సతీష్, ఖమ్మంపాటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

చౌటుప్పల్, జనవరి 20 ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి సంసద్ క్రీడామహోత్సవం 2025 2026 సంవత్సరం ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రేరణతో చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో భువనగిరి పార్లమెంటు స్థాయి మహా క్రీడోత్సవం క్రికెట్ పోటీలను మంగళవారం సాయంత్రం మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలిగి తీయడం కోసం ప్రధానమంత్రి సంసద్ పేరుతో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీలలో గెలుపు, ఓటములు సహజమేనని, ప్రతి ఒక్కరు పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, బిజెపి నాయకులు రమణగోని శంకరయ్య, దూడల బిక్షం, ముత్యాల భూపాల్ రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, ఆలె చిరంజీవి, ఆర్గనైజర్లు దిండు భాస్కర్, కట్ట కృష్ణ, ఆల్మాస్ పేట గౌతమ్, పల్లం కిషోర్, బాతరాజు బన్నీ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నవీన్ ఎన్నిక పట్ల హర్షం

చౌటుప్పల్, జనవరి 20 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సాయంత్రం చౌటుప్పల్ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు జైశ్రీరామ్ నినాదంతో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత వాల్యోపేతమై దూకుడుగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, నాయకులు పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, మునుగాల తిరుపతిరెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలె చిరంజీవి, చినుకని మల్లేశం, వనం ధనంజయ, పకీరు శ్రీనివాస్ రెడ్డి, బత్తుల జనార్ధన్, కడవేరు పాండు, ఉప్పాగుల నాగరాజు, జాల మల్లేశం, చేకూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

తుంగతుర్తి. జనవరి (ప్రభాత వార్త)

ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎస్సై క్రాంతి కుమార్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమ నిర్వహించి మాట్లాడుతూ.ప్రజలు ముందస్తు జాగ్రతలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రతలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని కోరారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని దిక్కులేని వారు అవుతారని అన్నారు. పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు



## నూతన వన నర్సరీ పనులు ప్రారంభం

మోతె, జనవరి 21 ప్రభాత వార్త..



మోతె మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో సర్పంచ్ కొరివి నాగమణి ఆధ్వర్యంలో నూతన వన నర్సరీ పనులు ప్రారంభించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు.పంచాయతీ కార్యదర్శి దేవేందర్, అమృత రెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నెస్పీ క్వార్టర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయించిన కలెక్టర్



మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త

పట్టణం లోని ఎన్నెస్పీ క్వార్టర్ ని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వగా... ఎన్నెస్పీ ఆస్తులపై కలెక్టర్ కి అధికారం లేదంటూ ఎన్నెస్పీ డీ ఈ క్వార్టర్ లోకి రాకుండా అడ్డు కోగా రెవెన్యూ ఎన్నెస్పీ ఉద్యోగుల మధ్య వాగ్వివాదం జరిగింది. వివరాలు పరిశీలిస్తే... అద్దె భవనాల్లో వున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగాఉన్న భవనాల్లోకి మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు వాక్ఫ్ బోర్డు భవనం లో అద్దెకు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ కార్యాలయంను, ఖాళీగా ఉన్న ఎన్నెస్పీ డీ ఈ నివాస క్వార్టర్ ని అందుకు కేటాయిస్తూ ఈ నెల 12న జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్భవనాన్ని స్వాధీనంలోకి తీసుకోమని సబ్ రిజిస్టర్ ని ఆదేశించగా మంగళవారం సబ్ రిజిస్ట్రార్ బలరాం తమ ఫైల్స్ తీసుకొని క్వార్టర్ వద్దకు వెళ్ళాడు. అప్పటికే అక్కడ ఉన్న ఎన్నెస్పీ డీఈ సైదానాయక్ ఇందుకు నిరాకరించి ఫైల్స్ ని అడ్డుకున్నాడు. దీంతో రెవిన్యూ ఎన్ఎస్పి అధికారుల మధ్య వాగివాదం పెరిగి తోపులాడుకున్నారు. సబ్ రేజిస్ట్రార్ బలరాం రిజిస్ట్రేషన్ రికార్డులను అదే భవనంలో ఖాళీగా వున్న మరో గదిలో పెట్టగా ఎన్ఎస్పీ సిబ్బంది ఆ గది తాళం వేశారు. రెవిన్యూ అధికారుల సహాయంతో అదే గదికి సబజిస్ట్రార్ మరో తాళం వేయించడంతో సమస్య ఉన్నతాధికారుల వద్దకు చేరింది.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు (ఎం), జనవరి 20 ప్రభాతవార్త

: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి రాములు గౌడ్ (55), తండ్రి అంజయ్య గౌడ్ ఈనెల 16న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయారు. ఈ ఘటనలో ఆయన కాలు విరగడంతో పాటు వెన్నుముక, ఛాతి భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరకు, రాములు గౌడ్ రోజువారీ మాదిరిగానే కల్లు గీత పనికి వెళ్లగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చెట్టు ఎక్కేందుకు సరైన భద్రతా పరికరాలు లేకపోవడం, ఆధునిక రక్షణ సాధనాల కొరత ఈ ప్రమాదానికి కారణమై ఉండొచ్చని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన ఆయనను హైదరాబాద్ నాగోల్‌లోని సుప్రజ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో ఈరోజు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బీసు చందర్ గౌడ్, తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గనగాని మల్లేశం గౌడ్ ఆసుపత్రికి వెళ్లి రాములు గౌడ్‌ను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ధైర్యపరిచి, ఆయన త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూగీత కార్మికులు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో జీవనోపాధి పొందుతున్నారన్నారు. చెట్టు మీద నుంచి పడి గాయపడటం, మరణించడం తరచుగా జరుగుతున్నా ప్రభుత్వం సరైన రక్షణ చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదవశాత్తు చెట్టు నుంచి పడి చికిత్స పొందుతున్న రాములు గౌడ్‌కు తక్షణమే రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాల ని కోరారు.

# చౌటుప్పల్ వార్త



## రోడ్డు భద్రతపై అవగాహన

ఆత్మకూరు(ఎం), జనవరి 20 (ప్రభాత వార్త)

:మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రతపై సీఐ హనుమంతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరుగుతుండటంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు.వాహనదారులు రోడ్డు సూచిక బోర్డులను గమనిస్తూ, నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొని ట్రాఫిక్ నియంత్రణలో సహకరించారు.

## ఎమ్మెల్యే సార్.. డంపింగ్ యార్డ్ మాకొద్దు,

తుంగతుర్తి . జనవరి 20.(ప్రభాత వార్త)



ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని కోరుతూ దళితులు మంగళవారం 365 జాతీయ రహదారి పక్కన కొత్తగూడెం లోని సర్వే నెంబర్ 10 ,11లో భూమిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత 50 సంవత్సరాల క్రితం నుండి పేద దళిత్తుల జాతీయ రహదారి పక్కన గల సర్వే నెంబర్ 10 ,11 లో గల భూమిని నిరుపేదలైన దళిత్తుల కొంత మందిమి వ్యవసాయం చేస్తూ మరి కొంతమంది గొర్లు, మేకలు, బర్లను మేపుతూ జీవనోపాధి సాగిస్తున్నామన్నారు. గ్రామంలో కొంతమంది ఒర్వలేక, అధికారులతో కుమ్మక్కై భూములలో నూతనంగా డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. డంపింగ్ యార్డ్ ను రద్దు చేయకపోతే అధికారుల తీరుపై మరో పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్టిపల్లి శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులు కాసర్ల ఉప్పలయ్య కంచం సందీప్, వగలగాని రాము, మట్టిపల్లి ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు మల్లెపాక శ్రీను, మల్లపాక చంటి, కాసర్ల రాకేష్, నకిరేకంటి నాగేశ్వరరావు, కామ యాదయ్య, వగలగాని కృష్ణ, వర్దెల్లి నాగరాజు, వీరబోయిన లింగయ్య యాదవ్, మహేష్, నకిరేకంటి పద్మ, అవిలయ్య, మేద్దుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో సొంత గూటికి చేరిన నాయకులు

బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త



:మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చినాల జంగయ్య, గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యులు చినాల రాజు మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసిన వారిని పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, రాయరావుపేట గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల్ల సత్యనారాయణ, బండారు ఆగమయ్య గౌడ్, బొర్ర గండయ్య, గంగ దారి శంకరయ్య, రంగోల్ల సతీష్, వంశీ, గాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న తిరునాళ్ళ జాతర ఏర్పాట్ల సమావేశం

**మేళ్ళచెరువు జనవరి 20 ప్రభాతవార్త:**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణములో మంగళవారం జరిగిన సమావేశంలో కార్య నిర్వహణాధి కారి నాగేళ్ళ శంభిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ బుధ వారం జిల్లా కలెక్టర్ సారధ్యంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవముల బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర ఏర్పాట్ల సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి కరోజుల పాటు జరుగు కళ్యాణ మహోత్సవముల తిరువాళ్ళజాతరలో ఉమ్మడిరాష్ట్రస్థాయి ఎద్దుల పందేములలో, కబడ్డీ పోటీలలో లైటింగ్ ప్రభలు, వివధ సాంస్కృతిక కార్యక్రమాలలో లక్షలాదిమంది భక్తులు పాల్గొంటారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సిమెంట్ పరిశ్రమల యజమాన్యాలు, ప్రభల కమీటీలు, ఎద్దుల వందేముల కమిటీలు, ఆటలపోటీల కమిటీలు, వివిధ జాతరకమీటీల సభ్యులు, దాతలు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొని తిరునాళ్ళజాతర ఏర్పాట్లు సమావేశమును విజయవంతము చేయాలనికోరారు. ఈ సమావేశములో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, జాతరకమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ సమన్వయ కర్తలు వీరే

**నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తలను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, సమన్వయ కర్తలు అభ్యర్థి ఎంపికనుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని విషయాల్లో చొరవ తీసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు, సమన్వయ కర్తలుసాముల శివా రెడ్డి, భూక్యా మంజు నాయక్,ఆదూరి కిశోర్ రెడ్డి,గుండా బ్రహ్మా రెడ్డి,కాకునూరి భాస్కర్ రెడ్డి,కొట్టే సైదేశ్వర రావు, శాగంరెడ్డి గోవింద రెడ్డి,బోగాల మోహన్ రెడ్డి,శెట్టి రామచంద్ర య్యనరాల కొండా రెడ్డి,చిలకల శ్రీనివాస్ రెడ్డి,నందిరెడ్డి ఇంద్రా రెడ్డి,బచ్చలకూరి బాబు,సింగారపు సైదులు,చిలక గురవయ్యలను నియమించారు సమన్వయ కర్తలు కౌన్సిలర్లుగా పోటీచేయదలుకున్న వారినుండి దరఖాస్తులు సేకరించి. వారి ప్రతిపాదనలు స్థానిక శాసన సభ్యులు మంత్రి కి అందజేస్తారని వెల్లడించారు

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**గరిడేపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :**



ఈనెల 25 నుంచి హైదరాబాదులో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐదవ జిల్లా నాయకురాలు సుందరి రమాదేవి కోరారు. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో మంగళవారం జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. మహిళల రక్షణ, వారి హక్కుల సాధన కోసం ఐద్వా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భూతం సరిత, పెండెం నాగజ్యోతి, లింగమ్మ, జుట్టుకొండ సుశీల, మహాలక్ష్మి, వెంకటమ్మ, సరోజన రాజు, నారాయణమ్మ, ఎల్లావుల పిచ్చమ్మ, జ్యోతి, నాగమ్మ, నాగమణి, విజయ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం ఎల్ సి పింగళి జన్మదిన వేడుకలు

**నేరేడుచర్ల జనవరి 20 ప్రభాతవార్త** నేరేడుచర్లపి ఆర్ టి యు టీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి పిఆర్ టి యుమండల అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు బట్టు మధు , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాలోతు బాలు పరశురాములు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ రెడ్డి కట్ట శ్రీనివాస్ రెడ్డి కే సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సత్యనారాయణ కే ప్రసాద్ మండల సొసైటీ అధ్యక్షులు ఎం వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి డి నాగయ్య పిఆర్టియు మండల నాయకులు పి రవి జానకి రాములు బి అంజయ్య తదితరులుపాల్గొన్నారు



# వాసవీ మాత అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 20, ప్రభాత వార్త:**
హుజూర్ నగర్ పట్టణంలో వాసవి మాతా ఆత్మార్పణ కార్యాక్రమం వాసవి క్లబ్, ఆర్య వైశ్య ప్రముఖులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళ వారం ఉదయం 102 గోత్రాలతో మూల విరాట్ వాసవి అమ్మవారికి పంచామృతాభిషేకములు,విశేష అలంకరణ అనంతరం శోభా యాత్ర (నగర సంకీర్తన) వాసవి సత్రం నుండి పట్టణంలోని ఇందిరా చౌక్ వరకు తిరిగి సత్రం వరకు అన్నమయ్య భజన మండలి బృందం మహిళా కోలా టాల బృందం భజనలతో, ఆట పాటలతో ఊరేగింపు నిర్వహిం చారు ఉత్సవమూర్తి అమ్మవారి కి భక్తులచే పంచామృత అభిషే కం తదుపరి మహిళల తో కుంకు మార్చన తదుపరి పుష్పాలతో సహస్రనామార్చన,కలశ స్థాప న ,నవగ్రహ స్థాపన లక్ష్మీ గణ పతి హోమం, వాసవీ హోమం పూర్ణా హుతి, మంగళ నీరాజనం 600 మందికి తీర్థ ప్రసాదలో, అన్న దానం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో వాసవి క్లబ్ ఆర్ సి గుండా ప్రవీణ్ కుమార్ ఆర్ ఎస్ ఉప్పల రామ నరేష్ జెడ్ సి కరాలపాటి పాపా రావు వాసవి క్లబ్ అధ్యక్షుడు వీరవల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి క్నాళగి నరసింహా రావు,జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పెను గొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల మాధవ్ కోశాధికారి ఆరేటి వెంక టలక్ష్మి ఒరుగంటి నరసింహారావు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు కుకడపు రామ్మోహన్ రావు ఒరుగంటి మట్టయ్య, మాశెట్టి



అనంతరాములు పేరూరి అశోక్ సింగిరి కొండ శ్రీనివాసరావు ఓరు గంటి నాగేశ్వరరావు బచ్చు రా మారావు నీరు మల్ల నరసింహా రావు గుండా శ్రీనివాసరావు ఏలరు రాంబాబు, సతీష్, శ్రీ మన్నారాయణ చంద్రశేఖర్ ఆంజ నేయులు మట్టపల్లి లక్ష్మీనారాయణ, కుక్కడపు కోటే శ్వరావు పారేపల్లి వెంకటేశ్వర్లు పారేపల్లి సత్యనారాయణ నర సింహారావు నాని పైడిమర్రి సతీ ష్ పురుషోత్తం, మురళి, శేఖర్ శ్రీనివాసరావు, మధు కిరణ్ చిరంజీవి, గోపి, గణేషు, గుండా సుశీల అనంతలక్ష్మి ఈశ్వరమ్మ లత పద్మ నాగలక్ష్మి చేపూరి లక్ష్మ ణ్ (వీడియో) స్రవంతి చిల్లంచెర్ల గీత ఆనంద్, మోనిక పావని శృతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా హుజూర్ నగర్ నియోజకవర్గం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 20, ప్రభాతవార్త:**
అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని ఉంచుతానని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వడ్డీ లేని రుణాలలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 365 స్వయం సహాయక సంఘాలకు 1, 36,62,586 రూపాయల చెక్కులను, దివ్యాంగు లకు ట్రై సైకిల్స్, మోటర్ స్కూటీలు,లాప్ టాప్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత మహిళలతో పాటు పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేస్తున్నదని చెప్పారు. దివ్యాంగులు ట్రై సైకిల్స్, మోటర్ స్కూటీలు, లాప్ టాప్ లను అందించామని ,ఇంకా ఎక్కువ సంఖ్యలో పరికరాలు అవసరం అయితే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అర్హత ఉన్న వారందరికీ దివ్యంగ పరికరాలు ఇస్తామన్నారు. హుజూర్ నగర్ లో 912 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల కింద 272 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి కింద 785 సంఘాలకు 32 కోట్లు 60 లక్షలు, స్వయం ఉపాధి కింద 127 సంఘాలకు 1. 90 కోట్ల రూపాయల రుణాలను అంద జేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 7836 చీరలను పంపిణీ



చేస్తున్నామని, ఈ నెల 22న ఇంకా అవసరమైన వారందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేయనున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని, ప్రత్యేకించి వైద్య సహాయం అవసరమైన వారికి 461 మందికి కోటి 92 లక్షల రూపాయల చెక్కులను నేడు పంపిణీ చేశామని,ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటి వరకు 21 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, రామస్వామి గుట్ట దగ్గర ఉన్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తామని, ఇల్లు అవసరమైన వారు రెండు రోజుల్లో దరఖాస్తుల సమర్పించాలని మంత్రి కోరారు. డిగ్రీ, జూనియర్ కళాశాలలో నిర్మాణం, ఆసుపత్రిలో సిటీ స్కాన్, డయాలసిస్, బ్లడ్ బ్యాంకు వంటివి ఏర్పాటు చేశామని, నాగార్జునసాగర్ కెనాల్ కింద ఇప్పటి వరకు పండించని ధాన్యం గత రెండేళ్లలో అత్యధిక పంట పండించడమే కాకుండా ఎంఎస్ పి కి అత్యధిక ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 13,500 కోట్ల రూపాయల వ్యయంతో 3.17 కోట్ల మందికి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, హుజూర్ నగర్ లో 123 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల మంజూరు అయిందని ,ఈనెల 23న రాష్ట్ర గవర్నర్ ద్వారా వ్యవసాయ కళాశాల శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్ల డించారు. మహిళా సంక్షేమంలో భాగంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ,సన్న బియ్యం, నూతన రేషన్ కార్డ్, విద్య, వైద్యం, రహదారులను ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చామని,28 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్ నిర్మించానని తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆదాయాన్ని సమకూర్చుకొని అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తున్నదని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఇచ్చే పరికరాల ద్వారా వారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ కే నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, ఆర్డిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కవిత,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ సుమంత్ రెడ్డి, పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికలలో సమిష్టిగా ముందుకు

### టిడిపి , జనసేన, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నిర్ణయం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 20,ప్రభాత వార్త:** రాబోయే హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికలలో కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పొత్తుతో పోటీ చేసేందుకు సిద్ధం గా ఉన్నట్లు కూటమి నేతలు ప్రకటించారు. మంగళవారం తెలుగుదేశం, జనసేన, ఫార్వర్డ్ బ్లాక్ ముఖ్య నాయకుల సమావే శం పట్టణం లో నిర్వహించారు. ఈ సమావేశం లో పాల్గొన్న నాయకుల నుంచి అభిప్రాయా లు సేకరించారు. పట్టణంలోని అన్ని వార్డు లలో పోటీ చేసే ఆసక్తి ఉన్న అభ్యర్థుల అభి ప్రాయాలు తెలుసు కునేందుకు త్వరలో పెద్ద ఎత్తున కూటమి నేతలతో కలిసి సమావేశం నిర్వహించాలని నిర్ణ యించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ , శీతల రోష పతి, జనసేన పార్టీ నాయకులు గాదనబోయిన సైదులు షేకు హాసన్ మియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు పాలకూరి బాబు, టిడిపి నాయ కులు చల్లా వంశీ, తమ్మిశెట్టి రాములు వల్లపు దాసు కోట య్య గుండె బోయిన వెంకన్న యాదవ్ ఉదాదారి వెంకయ్య జనసేన నాయకులు గుణగంటి నాగరాజు గౌడు , శీలం నాగరా జు,అల్లావుద్దీన్ రెంటల్ పవన్, లచ్చుమల్ల రమేష్ రాజేష్ తది తరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త





:కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా... మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సి పాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు.అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు..ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో ఉండాలన్నారు.అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు , శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ.12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ పూజలు

సూర్యాపేట టౌన్, జనవరి 20, ప్రభాతవార్త:



ఆర్యవైశ్యుల కులదేవత వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ పూజలు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్ శ్రీ వాసవి మాతకు, ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వాసవి మాత వ్రతం తో పాటు హోమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సింగిరికొండ రవిందర్ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, భక్తులు తాళ్లపల్లి రామయ్య, శ్రీరంగం రాము, రాచకొండ శ్రీనివాస్, యమ సంతోష్, చల్లా లక్ష్మయ్య, గుండా ఉపేందర్, కలకోట లక్ష్మయ్య, శ్రీనివాస్ గుప్తా, సింగిరి కొండ సుకుమార్, తెల్ల ప్రభాకర్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, చిలుకల శ్రీనివాస్, స్వాతి తదితరులు పాల్గొన్నారు..

## ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

సూర్యాపేట, జనవరి 20, ప్రభాతవార్త




:జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి. పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు.రోడ్డు భద్రత పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ముందుకెళ్లాలి అని అధికారులకు సూచనలు చేశారు. ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. తప్పుడు మార్గంలో ప్రయాణం చేయొద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.ఈ సమావేశం నందు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు నాగేశ్వరరావు, రాజశేఖర్, వెంకటయ్య, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

## ఎకరాకు రూ.30 లక్షలు చెల్లించాలి

మోతె.. జనవరి 21 ప్రభాత వార్త.



.పాలేరు జలాల ఎత్తిపోతల పథకం భూసేకరణ పరిహారం పై జీవో 120 ప్రకారం రైతులతో ముఖాముఖి మాట్లాడేందుకు మంగళవారం రావిపహాడ్ లో ఆర్డీవో వేణు మాధవరావు నేతృత్వంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. రావి పహాడ్, అప్పన్నగూడెం గ్రామ పరిధిలో సుమారు 94 మంది రైతులకు చెందిన సుమారు 17 ఎకరాల భూములు సేకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ భూములకు ఇక్కడి రిజిస్ట్రేషన్ ధరకు మూడు రెట్లు కలిపితే ఎకరాకు రూ.15లక్షలు ప్రభుత్వం పరిహారంగా చెల్లిస్తుందని ఆర్డీవో వివరించారు. దీనిపై రైతుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.కొందరు ఎకరాకు రూ.30 లక్షలు ఇవ్వాలని అధికారులను కోరారు. ఇచ్చిన ధర ఇస్తే అంగీకరిస్తామని, అంతకు తగ్గేదేలేదంటూ అధికారులతో రైతుల వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు రైతులను లిఖితపూర్వక దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోడి లింగయ్య ,ప్రసాద్‌తహసీల్దార్ వెంకన్న, డీటీ పుష్ప, ఆర్ ఐ లు కరుణాకర్ రెడ్డి, రమేష్, పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతలో మునిపంపుల ప్రజలు భాగస్వామ్యం కావాలి



రామన్నపేట, జనవరి 20 20, ప్రభాతవార్త

పరిశుభ్రత లో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పరిసర ప్రాంతాలను కలుషితం కాకుండా చూసుకోవాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. మంగళవారం గ్రామంలోని ఒకటవ వార్డులో అపరిశ్రుతంగా పేరుకుపోయిన కంప చెట్లని, పిచ్చి మొక్కలని తొలగించి మూసుకుపోయిన రహదారులను జెసిబి తో శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగమ్మనర్సింహా, యాదాసు లక్ష్మణ్, గ్రామ ప్రజలు ఎండీ మైనొద్దీన్,కూనూరు లింగస్వామి,నప్పిడి భగవంత రెడ్డి, నోముల నర్సి రెడ్డి,ఎండీ బద్రోద్దీన్,శానగొండ శ్రీధర్,ఉయ్యాల స్టాలిన్,గ్రామ పంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, కనుకుంట్ల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగరడమే లక్ష్యం



భువనగిరి రూరల్ జనవరి 20 ప్రభాతవార్త

:భువనగిరి బిఆర్ఎస్ మండల సర్పంచ్ ల ఫోరమ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హోటల్ వివేరా లో ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మండల అధ్యక్షులు, తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ,సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష శ్రీనివాస్,మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్య, భువనగిరి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, గ్రామాల సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ దిమ్మె లు కూల గొట్టండి అనే ముఖ్య మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

తుంగతుర్తి. జనవరి 20.ప్రభాత వార్త.

పరమైన హోదా లో ఉన్న ముఖ్య మంత్రి ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్ దిమ్మెలను క్ూల్చలడి అని మాట్లాడాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూప్రజాస్వామ్యం లో ఉన్న పార్టీ లకు అన్ని హక్కులు సమానంగానే ఉంటాయని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా పార్టీ దిమ్మెలను కూల్చాలని చెప్పడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.గత పదేళ్లలో ఏ ఒక్కనాడైనా కెసిఆర్ ఈ విధంగా మాట్లాడితే మీ పార్టీ ఉండేదా అన్నారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ ని దిమ్మలు కొల్చమనడం ఎంతవరకు సమంజసమని అన్నారు.ఏ గ్రామంలో పార్టీ దిమ్మెను ముట్టుకున్న ప్రజల తిరుగుబాటుకు గురికాకా తప్పదని అన్నారు.ముఖ్యమంత్రి ఇకముందు అయినా ఇలాంటి ప్రకటనలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లానాయకులు గుండగాని రాములు గౌడ్,మండల నాయకులు గుండగాని దుర్గయ్య ,గోపగాని రమేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,గోపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకన్న ,కిరణ్ పాల్గొన్నారు.